

తెలంగాణ ప్రతి వార్త సంచలనం



హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 280 ఆదివారం 15 నవంబర్ 2026 పేజీలు : 8 వెల : 2/-

విదేశీ ప్రభుత్వాల పై ఒత్తిడి తెచ్చేందుకు చైనా విదేశీ పౌరులను నిర్బంధిస్తోందన్న నివేదిక

ఈ విధానాన్ని 'హోస్టేజ్ డిప్లొమసీ'గా అభివర్ణన

సేఫ్‌గార్డ్ డిఫెండర్స్ సంస్థ వ్యవస్థాపకుడు పీటర్ డాలిన్ విశ్లేషణ

వెలుగులోకి వచ్చిన ఘటనలు వాస్తవ సంఖ్యలో కొంత భాగమేనని వెల్లడి



2

వచ్చే వారం చైనాలో సమావేశం కానున్న ట్రంప్, పుతిన్, జిన్‌పింగ్

ప్రపంచంలోని మూడు అతిపెద్ద అణుశక్తి దేశాల మధ్య అరుదైన భేటీ

కొత్త అణ్వాస్త్ర ఒప్పందమే ప్రధాన అజెండాగా చర్చలు

ఫలితాల కన్నా ఇది ప్రతీకాత్మక భేటీయేనంటున్న విశ్లేషకులు

2



ఈ పథకం కింద రూ.5 లక్షల జీవిత బీమా



2

సంక్షేమ పథకాన్ని రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి కలిసి ప్రారంభం

రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం

హైదరాబాద్‌లో జరిగిన సభకు ముందు గిగ్ వర్కర్ల భారీ బైక్ ర్యాలీ

కేంద్రం, ఎన్నికల సంఘం, అదానీ పై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు

హైదరాబాద్ వేదికగా జరిగిన ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సదస్సు 'భారత్ సమ్మిట్ 2026' ముగింపు కార్యక్రమంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పాల్గొని ప్రసంగించారు. 2014 తర్వాత దేశ రాజకీయాల్లో వచ్చిన మార్పులు, ఎన్నికల వ్యవస్థ, ఆర్థిక విధానాలపై ఆయన కేంద్ర ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

2



భారత్ సమ్మిట్‌ను అడ్డుకుంటామని హెచ్చరించడంతో పోలీసుల ముందస్తు చర్యలు

దేశ ప్రతిష్టను దిగజార్చేలా సదస్సు నిర్వహిస్తున్నారన్న రాంచందర్‌రావు

రాష్ట్రవ్యాప్తంగా నల్లజెండాలతో నిరసనలకు పిలుపునిచ్చిన బీజేపీ శ్రేణులు



2

అక్రమంగా అండాల సేకరణ కేసు.. వెలుగులోకి వస్తున్న చీకటి కోణాలు



కొంతమంది మహిళల నుంచి అక్రమంగా అండాలను (ఎగ్స్) సేకరించడంపై మరో ఐదు కేసులను పోలీసులు నమోదు చేశారు. ఈ కేసులో పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సద్గురు హెల్త్‌కేర్ సర్వీసెస్, ఒయాసిస్ ఫెర్టిలిటీ క్లినిక్స్ నిర్వాహకుల పై కొత్తగా 5 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని పోలీసులు వెల్లడించారు. – మిగతా2లో

మెట్ల బావుల పరిరక్షణకు ప్రత్యేక ఎస్‌వోపీలు



జాతీయ స్థాయికి విస్తరించేలా కార్యాచరణ ప్రణాళిక

త్వరలోనే కేంద్ర హోంశాఖ కార్యదర్శితో కమిషనర్ భేటీ

తెలంగాణవ్యాప్తంగా 600కు పైగా మెట్ల బావుల గుర్తింపు

భూగర్భ జలాల పెంపే ప్రధాన లక్ష్యం

2

హైదరాబాద్ పర్యటనలో ఉన్న ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని నిలదీసిన కేటీఆర్



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రశ్నల వర్షం కురిపించారు. – మిగతా2లో

కేంద్రం, ఎన్నికల సంఘం, అదానీ పై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు

హైదరాబాద్ వేదికగా జరిగిన ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సదస్సు 'భారత్ సమ్మిట్ 2026' ముగింపు కార్యక్రమంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పాల్గొని ప్రసంగించారు. 2014 తర్వాత దేశ రాజకీయాల్లో వచ్చిన మార్పులు, ఎన్నికల వ్యవస్థ, ఆర్థిక విధానాలపై ఆయన కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ దేశంలో జరుగుతోన్న పలు అంశాల్ని స్పృశించారు. 2014లో దేశంలో జరిగిన ఎన్నికలు అంతకుముందు జరిగిన ఎన్నికలకంటే పూర్తిగా భిన్నమైనవని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఆ ఎన్నికల సమయంలో మిలియన్ల కొద్దీ డబ్బు రాజకీయాల్లోకి ప్రవహించిందని, అది దేశ రాజకీయ ముఖచిత్రాన్నే పూర్తిగా మార్చివేసిందని అన్నారు. దేశంలో విపరీతమైన నగదు ప్రవాహం (లిక్విడిటీ) కారణంగా రాజకీయ వ్యవస్థ మొత్తం భ్రష్టుపట్టిపోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల సమయంలో ఏకంగా 14 కోట్ల మంది ఓటర్లు కాదని ఎన్నికల సంఘం పేర్కొందని రాహుల్ గాంధీ చెప్పుకొచ్చారు. అంత పెద్ద మొత్తంలో ఓట్లు తొలగించి ఎన్నికలు జరిపితే, వాటిని అసలు ఎన్నికలు అని ఎలా అంటారని ఆయన ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోదీ, పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ మాత్రమే దేశాన్ని ఆక్రమిస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశంలోని కీలకమైన పోర్టులు, ఎయిర్‌పోర్టులు, గనులు (మైన్స్) అన్నీ అదానీ చేతుల్లోకి వెళ్లిపోతున్నాయని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన అన్ని వ్యవస్థలు వారి చేతుల్లోనే బందీ అయ్యాయని, ప్రతిపక్షంగా తాము ఏదైనా చేద్దామన్నా వ్యవస్థల నుంచి ఎలాంటి మద్దతు లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవస్థలు సహకరించకపోయినా తాము నిరాశ చెందకుండా నేరుగా ప్రజల్లోకి వెళ్లగలిగామని రాహుల్ తెలిపారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు సాగిన 'భారత్ జోడో' పాదయాత్ర ద్వారా కోట్లాది మంది ప్రజలను నేరుగా కలుసుకున్నామని, ఆ ప్రయాణంలో మమ్మల్ని మేము మరింతగా తెలుసుకోగలిగామని చెప్పారు. రాజకీయాల్లో హింస, ద్వేషం, కోపం ఎన్నటికీ పనిచేయవని.. కేవలం ప్రేమ, అభిమానం, అహింస, సత్యం మాత్రమే ఎప్పటికీ గెలుస్తాయని ఆయన స్పష్టం చేశారు. తమ సిద్ధాంతాలకు కట్టుబడి, సత్యం, అహింసా మార్గంలోనే తమ పోరాటం కొనసాగుతుందని రాహుల్ గాంధీ ఉద్ఘాటించారు.

ఈ పథకం కింద రూ.5 లక్షల జీవిత బీమా

తెలంగాణలో గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. వారికి రూ.5 లక్షల జీవిత బీమాతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం అందించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లోని జయభేరీ గ్రౌండ్స్‌లో శనివారం నిర్వహించిన సభలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో కలిసి 'తెలంగాణ గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ పథకం' విధివిధానాలను ఆయన ప్రారంభించారు.

గిగ్ వర్కర్లకు చట్టబద్ధమైన గుర్తింపు

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గిగ్ వర్కర్లు కష్టానికి తగిన ఆదాయం పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రాహుల్ గాంధీని కలిసిన గిగ్ వర్కర్లు తమకు చట్టపరమైన రక్షణ, గుర్తింపు లేదని సమస్యలు వివరించారని గుర్తుచేశారు. వారికి న్యాయం చేస్తామని అప్పట్లో రాహుల్ హామీ ఇచ్చారని, ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు. వివిధ రంగాలకు చెందిన పలువురి అభిప్రాయాలు, సలహాలు తీసుకున్న తర్వాతే ఈ చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండటమే కాంగ్రెస్ పార్టీ విధానమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

బైక్ ర్యాలీలో పాల్గొన్న రాహుల్, రేవంత్

సభకు ముందు శిల్పకళా వేదిక నుంచి జయభేరీ గ్రౌండ్స్ వరకు గిగ్ వర్కర్లు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం జయభేరీ గ్రౌండ్స్‌లో రాహుల్ గాంధీ గిగ్ వర్కర్లతో ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలు, డిమాండ్లను నేరుగా అడిగి తెలుసుకున్నారు.

మెట్ల బావుల పరిరక్షణకు ప్రత్యేక ఎస్‌వోపీలు

తెలంగాణలో చెరువుల పునరుద్ధరణకు అమలు చేస్తున్న స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్‌వోపీ)లను ఇకపై చారిత్రక మెట్ల బావుల పరిరక్షణకు కూడా వర్తింపజేయనున్నట్లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మెట్ల బావుల పరిరక్షణ, అవగాహన కార్యక్రమంలో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని భవిష్యత్తులో జాతీయ స్థాయి విధానంగా ముందుకు తీసుకెళ్లే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో నీటి ఎద్దడి, వరద నియంత్రణ, కరవు నివారణ అంశాలపై వచ్చే మంగళవారం కేంద్ర హోంశాఖ కార్యదర్శితో సమావేశం కానున్నట్లు రంగనాథ్ తెలిపారు. ఈ భేటీలో చెరువుల సంరక్షణతో పాటు ప్రాచీన మెట్ల బావుల పునరుద్ధరణను కూడా ప్రధాన ఎజెండాగా చేర్చనున్నట్లు చెప్పారు. చెరువులతో పోలిస్తే మెట్ల బావులు వికేంద్రీకృత జల వనరులుగా సమాజానికి ఎంతో మేలు చేస్తాయని ఆయన వివరించారు. గతంలో ఆలయాలు, చెరువుల పరిసరాల్లో ఉన్న అనేక మెట్ల బావులు కాలక్రమేణా కనుమరుగయ్యాయని, వాటిని తిరిగి వెలుగులోకి తెచ్చి పునరుద్ధరిస్తే భూగర్భ జల మట్టాలు గణనీయంగా పెరుగుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావంతో నెలకొన్న నీటి కొరత నేపథ్యంలో ఈ చర్యలు ఎంతో ఆవశ్యకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికే హైదరాబాద్ పరిధిలో దాదాపు అంతరించిపోయిన పలు చెరువులను హైడ్రా విజయవంతంగా పునరుద్ధరించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అధికారిక లెక్కల ప్రకారం తెలంగాణవ్యాప్తంగా 600కు పైగా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 160కి పైగా మెట్ల బావులు ఉన్నట్లు గుర్తించారు. క్షేత్రస్థాయిలో వీటి సంఖ్య మరింత ఎక్కువగా ఉండే అవకాశముంది. కాగా, ఈ సదస్సు సందర్భంగా ఆకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సంప్రదాయ మెట్ల బావుల వారసత్వం, పూర్వకాలపు నీటి సంరక్షణ పద్ధతులపై ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ మాట్లాడుతూ.. ప్రస్తుత నీటి సంక్షోభం కారణంగా పురాతన నీటి పరిరక్షణ పద్ధతుల పై ప్రాధాన్యత పెరిగిందన్నారు. సంప్రదాయ జల వనరుల సంరక్షణకు సంబంధించిన కీలక అంశాలను క్యూర్ చట్టంలో చేర్చినట్లు ఆయన వెల్లడించారు. ప్రాచీన జల వనరులకు జీవం పోయడం ద్వారా నగరంలో నీటి భద్రతను పటిష్ఠం చేయవచ్చని అధికారులు భావిస్తున్నారు.

భారత్ సమ్మిట్‌ను అడ్డుకుంటామని హెచ్చరించడంతో పోలీసుల ముందస్తు చర్యలు

హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీ వేదికగా జరుగుతున్న 'భారత్ సమ్మిట్' నేపథ్యంలో తెలంగాణలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ సదస్సు ముగింపు సమావేశాలకు కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ హాజరవుతున్న క్రమంలో ఆయన పర్యటనను అడ్డుకుంటామని బీజేపీ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. ఈ ఉదయం తార్నాకలోని రాంచందర్‌రావు నివాసం వద్ద ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు భారీగా మోహరించారు. ఆయన ఇంటి నుంచి బయటకు రాకుండా గృహనిర్బంధంలో ఉంచారు. రాహుల్ గాంధీ పర్యటనను అడ్డుకోవడంతో పాటు సమ్మిట్‌కు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ శ్రేణులు నల్లజెండాలతో నిరసనలు చేపట్టాలని రాంచందర్‌రావు పిలుపునివ్వడమే పోలీసుల చర్యకు కారణమైంది. తన గృహనిర్బంధంపై రాంచందర్‌రావు తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ తీరును తప్పుబట్టారు. "భారత్ సమ్మిట్ పేరుతో విదేశీయులను ఆహ్వానించి దేశ ప్రతిష్టను, ప్రధాని మోదీ ప్రభుత్వాన్ని కించపరిచే ప్రయత్నం చేస్తున్నారు" అని ఆయన ఆరోపించారు. దేశ వ్యతిరేక శక్తులతో కలిసి ఈ సదస్సును నిర్వహిస్తున్నారని, రాహుల్ గాంధీని రీలాంచ్ చేసేందుకే దీనిని వేదికగా మార్చుకున్నారని ఆయన విమర్శించారు. మరోవైపు తమ పార్టీ అధ్యక్షుడి హౌస్ అరెస్ట్‌పై బీజేపీ వర్గాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం అణచివేస్తోందని ఆరోపించాయి. హెచ్‌ఐసీసీ పరిసరాల్లో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

అక్రమంగా అండాల సేకరణ కేసు.. వెలుగులోకి వస్తున్న చీకటి కోణాలు

కొంతమంది మహిళల నుంచి అక్రమంగా అండాలను (ఎగ్స్) సేకరించడంపై మరో ఐదు కేసులను పోలీసులు నమోదు చేశారు. ఈ కేసులో పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సద్గురు హెల్త్‌కేర్ సర్వీసెస్, ఒయాసిస్ ఫెర్టిలిటీ క్లీనిక్స్ నిర్వాహకులపై కొత్తగా 5 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని పోలీసులు వెల్లడించారు. అండాల దానం పేరుతో మహిళల అక్రమ రవాణాకు కొంతమంది పాల్పడుతున్నట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు రంగంలోకి దిగి చర్యలు చేపట్టారు. హైదరాబాద్, రంగారెడ్డి డీఎంహెచ్ఓల వేర్వేరు ఫిర్యాదులతో జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, మియాపూర్, మహంకాళి, మలక్‌పేట పోలీస్ స్టేషన్‌లలో ఈ కేసులను నమోదు చేశారు. ఆ కంపెనీల డైరెక్టర్, ఎండీ గెదెల దుర్గారావుతో పాటు డోనర్ ఫెసిలిటేటర్లు అమిత్ శర్మ, నిఖత్ పర్వీన్, దీపిక తదితరులపై కేసులు నమోదు చేశారు. మదీనాగూడ ప్రధాన కార్యాలయంగా ఒయాసిస్ ఫెర్టిలిటీ బ్రాండ్ పేరుతో 10 రాష్ట్రాల్లో 46 క్లీనిక్‌లను నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. జనవరి నుంచి ఇప్పటివరకు నిబంధనలకు విరుద్ధంగా 66 మంది మహిళల నుంచి అండాలను సేకరించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. బేగంపేటలోని ఓ మహిళా హాస్టల్‌లో పోలీస్, ఆరోగ్య శాఖ అధికారుల సంయుక్త తనిఖీల్లో 12 మంది బాధిత మహిళలకు విముక్తి కల్పించారు. పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల మహిళలకు రూ.50 వేల ఆశ చూపి హైదరాబాద్‌కు ఓ ముఠా రప్పించినట్లు సమాచారం. వైద్యుల పర్యవేక్షణ లేకుండానే మహిళలకు హార్మోన్ల ఇంజెక్షన్లు ఇచ్చి, బయోమెడికల్ వ్యర్థాల నిబంధనలను ఉల్లంఘించినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఒక మహిళాను తీసుకువస్తే ఫెసిలిటేటర్లకు రూ.65 వేల వరకు చెల్లించేలా ఒప్పందాలు చేసుకున్నట్లు సమాచారం. సేకరించిన అండాల సంఖ్య, నాణ్యత తగ్గితే ఫెసిలిటేటర్లకు చెల్లించే మొత్తంలో సగం కోత విధించేలా ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తోంది. జనవరి – అక్టోబరు నెలల మధ్య 66 మందికి ఈ ప్రక్రియలు జరపగా, తనిఖీ అధికారులకు కేవలం 47 మందికి సంబంధించిన రికార్డులు మాత్రమే దొరికాయి. మిగిలిన 19 మంది దాతల రికార్డులను ఏఆర్‌టీ బ్యాంక్ దాచిపెట్టినట్లు అధికారులు గుర్తించారు. ఈ రాకెట్‌కు సంబంధించి మల్కాజిగిరి పోలీసులు ఇప్పటివరకు 3 కేసుల్లో 8 మంది నిందితులను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. బీఎన్ఎస్ సెక్షన్లు – 125, 143(2), 143(3), 271, 318(4), 61(2), 111తో పాటు ఏఆర్‌టీ చట్టం కింద కేసులు నమోదు చేసి పరారీలో ఉన్న నిందితుల కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

హైదరాబాద్ పర్యటనలో ఉన్న ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని నిలదీసిన కేటీఆర్

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ప్రశ్నల వర్షం కురిపించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదో రాష్ట్ర ప్రజలకు రాహుల్ గాంధీ వెంటనే సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో 'అభయ హస్తం' పచ్చి అబద్ధాల పుట్ట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజల సొమ్ముతో హైదరాబాద్‌లో పర్యటిస్తున్న రాహుల్ గాంధీ... కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారెంటీలపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. బీసీ డిక్లరేషన్‌లో భాగంగా రూ. 1 లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి, మూడేళ్లలో రూ. 5,000 కోట్లు కూడా కేటాయించలేదని కేటీఆర్ ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల హామీని కూడా గాలికి వదిలేశారని మండిపడ్డారు. అలాగే ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నమ్మబలికి, కేవలం 10 వేల ఉద్యోగాలతో సరిపెట్టారని విమర్శించారు. విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డులు, పేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షల చొప్పున ఇచ్చే అంబేడ్కర్ అభయ హస్తం సాయం, మైనార్టీల నిధుల కేటాయింపుల్లోనూ ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపులు, రైతుల సమస్యల పై రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదని కేటీఆర్ నిలదీశారు.

విదేశీ ప్రభుత్వాల పై ఒత్తిడి తెచ్చేందుకు చైనా విదేశీ పౌరులను నిర్బంధిస్తోందన్న నివేదిక

ఇతర దేశాల ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు చైనా విదేశీ పౌరులను నిర్బంధిస్తోందా? వారిని దౌత్యపరమైన బేరసారాలకు సాధనంగా ఉపయోగించుకుంటోందా? చైనాలో విదేశీయులను అదుపులోకి తీసుకుంటున్న ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బీజింగ్ అనుసరిస్తున్న ఈ వైఖరిని 'హోస్టేజ్ డిప్లొమసీ'గా ఓ నివేదిక అభివర్ణించింది. చైనా పోలీసులు, దేశ భద్రతా మంత్రిత్వ శాఖ (ఎంఎస్ఎస్) విదేశీ పౌరులను లక్ష్యంగా చేసుకుంటున్న తీరు ఆందోళన కలిగిస్తోందని 'ది డిప్లొమాట్'లో ప్రచురితమైన కథనం పేర్కొంది. ఇప్పటివరకు వెలుగులోకి వచ్చిన ఘటనలు వాస్తవ పరిస్థితికి చిన్న భాగం మాత్రమే కావచ్చని నివేదిక అభిప్రాయపడింది. విదేశీ పౌరులను తమ విదేశాంగ విధానానికి ఉపయోగపడే సాధనాలుగా భావించినప్పుడు వారిని నిర్బంధించేందుకు చైనా అధికారులు మరింత వెనుకాడటం లేదని తెలిపింది. చెక్ రిపబ్లిక్‌కు చెందిన ఓ పౌరుడిని చైనా పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనను సేఫ్‌గార్డ్ డిఫెండర్స్ సంస్థ వ్యవస్థాపకుడు పీటర్ డాలిన్ ప్రస్తావించారు. చైనా గూఢచారిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని విడుదల చేయాలని చెక్ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకే ఇది జరిగి ఉండొచ్చని పేర్కొన్నారు. అమెరికాకు చెందిన ఇద్దరు పౌరులు, జపాన్‌కు చెందిన ఇద్దరు వ్యాపారవేత్తలు కూడా చైనా అధికారుల చర్యలకు గురైనట్లు తెలిపారు. అరుదైన ఖనిజాల రంగంలో పనిచేస్తున్న జపాన్ వ్యాపారవేత్తలను అదుపులోకి తీసుకున్నారని వివరించారు. ఓ బ్రిటిష్ పౌరుడు జైలు నుంచి విడుదలైన విషయం ఇటీవలే బయటపడిందని, ఓ చైనా జర్నలిస్టు ఆచూకీ, పరిస్థితి ఇప్పటికీ తెలియరాలేదని వెల్లడించారు. చైనా న్యాయవాదులు, జర్నలిస్టులు, స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు కూడా ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వీరంతా సాధారణ అరెస్టు లేదా నిర్బంధానికి గురైనవారు మాత్రమే కాదని డాలిన్ పేర్కొన్నారు. నిర్దేశిత ప్రదేశంలో, వారిని బయటి ప్రపంచానికి తెలియకుండా ఉంచుతున్నారని ఆరోపించారు. గతంలో తాను కూడా ఈ విధానానికి బాధితుడినని వెల్లడించారు. చైనా కమ్యూనిస్ట్ పార్టీ ఈ విధానాన్ని విస్తృతంగా ఉపయోగిస్తోందని డాలిన్ అభిప్రాయ పడ్డారు. విదేశీ పౌరులను ఇతర ప్రభుత్వాల పై ఒత్తిడి తెచ్చేందుకు ఉపయోగించుకోవడమే ఈ ధోరణిలోని అసలు ఆందోళనకర అంశమని పేర్కొన్నారు.

వచ్చే వారం చైనాలో సమావేశం కానున్న ట్రంప్, పుతిన్, జిన్‌పింగ్

ప్రపంచ రాజకీయాల్లో ఒక అరుదైన, అత్యంత కీలకమైన ఘట్టానికి రంగం సిద్ధమైంది. ప్రపంచంలోని మూడు అతిపెద్ద అణుశక్తి దేశాలైన అమెరికా, రష్యా, చైనా అధినేతలు ఒకే వేదికపై సమావేశం కానున్నారు. వచ్చే వారం చైనాలోని టెక్ హబ్ షెన్‌జెన్‌లో జరిగే 'ఆసియా-పసిఫిక్ ఎకనామిక్ కోఆపరేషన్' (ఏపీఈసీ) సదస్సు సందర్భంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య ఈ త్రైపాక్షిక భేటీ జరగనుంది. ఈ మేరకు వైట్ హౌస్ అధికారికంగా ధ్రువీకరించింది. అయితే, ఈ ముగ్గురు నేతలు కలవడం చరిత్రాత్మకమే అయినప్పటికీ, ఈ చర్చల ద్వారా పెద్దగా ఫలితాలు వస్తాయని ఆశించలేమని అంతర్జాతీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇది కేవలం ప్రతీకాత్మక సమావేశంగానే మిగిలిపోవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఈ మూడు దేశాల మధ్య సంబంధాలు సంక్లిష్టంగా ఉన్న నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికా-ఇరాన్ యుద్ధం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కొనసాగుతున్న తరుణంలో ఈ సమావేశం జరగడం గమనార్హం. ముఖ్యంగా ఇరాన్‌తో యుద్ధం, అణ్వస్త్ర నిల్వలపై మూడు దేశాల మధ్య ఒక కొత్త ఒప్పందం కుదుర్చుకోవడమే లక్ష్యంగా ఈ సమావేశం ఉపయోగపడుతుందని ట్రంప్ భావిస్తున్నారు. అమెరికా, రష్యాల మధ్య ఉన్న చివరి అణ్వస్త్ర ఒప్పందం (న్యూ స్టార్ట్) గత ఫిబ్రవరిలోనే ముగిసింది. దీంతో అర్ధ శతాబ్దం తర్వాత తొలిసారిగా ప్రపంచంలోని రెండు అతిపెద్ద అణు నిల్వలపై ఎలాంటి పరిమితులు లేకుండా పోయాయి. ఈ నేపథ్యంలో చైనాను కూడా భాగస్వామ్యం చేస్తూ కొత్త ఒప్పందం చేసుకోవాలని ట్రంప్ ప్రతిపాదిస్తున్నారు. అయినప్పటికీ, ఈ సమావేశానికి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రపంచంలో తమ పెరుగుతున్న పలుకుబడిని, ప్రతిష్టను చాటుకోవాలని జిన్‌పింగ్ భావిస్తున్నారని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

సంపాదకీయం

చరిత్ర వక్రీకరణకే వారోత్సవాల్లో మార్పు



దేశంలో 75 ఏళ్లుగా నిర్విరామంగా కొనసాగుతున్న ఒక గొప్ప చారిత్రక సంప్రదాయానికి కేంద్ర ప్రభుత్వం అనూహ్యంగా తెరదించింది. ప్రతి ఏటా నవంబర్ 14 నుంచి 20 వరకు దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించే జాతీయ సహకార వారోత్సవాలను నిలిపివేస్తున్నట్లు నిర్ణయించడం తీవ్ర విస్మయానికి గురిచేస్తోంది. భారత తొలి ప్రధాని, ఆధునిక దేశ నిర్మాత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి అయిన నవంబర్ 14న ఈ వేడుకలు ప్రారంభం కావడం దశాబ్దాలుగా ఆనవాయితీగా వస్తోంది. ఇప్పుడు వారోత్సవాల తేదీల మార్పు పూర్తిగా అసంబద్ధం. నెహ్రూ జ్ఞాపకార్థాన్ని, ఆయన పేరును ప్రజల మనసుల నుంచి పూర్తిగా తుడిచిపెట్టే దురుద్దేశంతోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందనే విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.భారత సహకార ఉద్యమానికి నెహ్రూ చేసిన సేవలు ఒక వారోత్సవానికి పరిమితమైనవి కావు. సహకార రంగాన్ని కేవలం రుణాలు ఇచ్చిపుచ్చుకునే ఆర్థిక వ్యవస్థగా కాకుండా గ్రామీణ ప్రజల జీవన వికాసానికి, సమసమాజ నిర్మాణానికి బలమైన సాధనంగా ఆయన భావించారు. స్వాతంత్ర్యానికి పూర్వం, ఆ తర్వాత కూడా దేశంలో సహకార ఉద్యమానికి నెహ్రూ అరుదైన సేవలు అందించారు. ఆగ్నేయాసియా సహకార నాయకత్వంపై అంతర్జాతీయ సదస్సులో ఆయన చేసిన ప్రసంగం ఈ దార్శనికతకు నిదర్శనం. వ్యవసాయం, గ్రామీణ పరిశ్రమలు, మార్కెటింగ్, పంపిణీ, నీటిపారుదల తదితర రంగాల్లో సహకారాన్ని విస్తరించేందుకు పంచవర్ష ప్రణాళికల్లోనూ నెహ్రూ ప్రాధాన్యమిచ్చారు.సహకార విధానం భారతదేశ సాధారణ ఆలోచనగా మారాలి' అని కలలుగన్న మహనీయుడు నెహ్రూ. అందుకే దేశంలోని సహకారవాదులు, రైతులు ఆయన్ను 'సహకార ప్రవక్త'గా కొలిచారు. అలాంటి మహానుభావుడి పేరుతో ముడిపడిన వారోత్సవాలను అర్ధంతరంగా రద్దుచేయడం పూర్తిగా అప్రజాస్వామికం, అసంబద్ధం. కేంద్రం తీసుకొచ్చిన కొత్త మంత్రిత్వశాఖ పేరుతో, జూన్ 29 నుంచి జూలై 6 మధ్య కొత్తగా వారోత్సవాలు జరపాలని నిర్ణయించడం కేవలం ఒక తేదీ మార్పు మాత్రమే కాదు, చరిత్రను వక్రీకరించే రాజకీయ కక్ష సాధింపు చర్యగా స్పష్టమవుతోంది. ఏడేళ్ల క్రితం ఏర్పాటైన ఒక మంత్రిత్వ శాఖ ఆవిర్భావ దినోత్సవాన్ని తెరపైకి తెచ్చి, దేశవ్యాప్తంగా ప్రజల జీవితాల్లో భాగమైన 75 ఏళ్ల చారిత్రక సంప్రదాయాన్ని తుడిచేయాలని చూడటం. పాలకుల సంకుచిత మనస్తత్వాన్ని ఎత్తిచూపుతోంది. అధికారంలో ఉన్నామనే అహంకారంతో దేశ నిర్మాణంలో భాగస్వాములైన నాయకుల ముద్రలను చెరిపేయాలని చూడటం చరిత్రను అవమానించడమే.నెహ్రూ సహకార దృక్పథంలోని అసలైన గొప్పదనం దాని ప్రజాస్వామిక స్వభావంలో ఉంది. 'సహకార సంఘాలను ప్రభుత్వ అధికారులు నిర్వహించకూడదు. అది పూర్తిగా ప్రజలు, సభ్యుల బాధ్యతగా ఉండాలి' అని ఆయన దృఢంగా నమ్మారు. ప్రభుత్వాలు ఈ రంగంలో జోక్యం చేసుకుంటే సహకార సంఘాల ఆత్మ, స్వభావం, ప్రాథమిక విలువలు దెబ్బతింటాయని హెచ్చరించారు. గ్రామస్వరాజ్యం, గ్రామీణ పరిశ్రమలు, చిన్న రైతులు ఆర్థికంగా బలోపేతం కావడం కోసం సహకారాన్ని శక్తిమంతమైన సాధనంగా చూశారు. సహకారం అంటే పై నుంచి విధించే పాలనా విధానం కాదు. కింది స్థాయి ప్రజలు స్వచ్ఛందంగా నిర్మించుకునే వ్యవస్థ అనేది ఆయన విశ్వాసం. స్వచ్ఛందం, స్వయంప్రతిపత్తి, సామాజిక సమన్వయం, పరస్పర ఆర్థిక స్వావలంబన అనే నాలుగు మూలస్తంభాల పైనే సహకార ఉద్యమం నిలబడాలని నెహ్రూ ఆకాంక్షించారు. శ్వేతవిప్లవ పితామహుడు డాక్టర్ వర్గీస్ కురియన్ సైతం నెహ్రూ సహకార దార్శనికతను కొనియాడారు. దేశంలో లక్షలాది సంఘాలు ఉండటం ముఖ్యం కాదని, ప్రజల ఆలోచనా విధానమే సహకారమయం కావాలని నెహ్రూ కోరుకున్నారని కురియన్ ఒక సందర్భంలో గుర్తు చేశారు. మహాత్మాగాంధీ గ్రామస్వరాజ్యం కల సాకారానికి సహకార రంగమే ఉత్తమ మార్గమని విశ్వసించిన నెహ్రూ ఆశయాలను నేడు అధికారంలో ఉన్నవారు కాలరాస్తున్నారు. వికేంద్రీకరణను బలపరచాల్సిన ప్రభుత్వమే, సహకార రంగాన్ని కేంద్రీకృతం చేసి రాజకీయ ఆయుధంగా మలచుకోవాలని చూడటం సమాఖ్య స్ఫూర్తికే ముప్పుగా పరిణమించింది. సహకార ఉద్యమం ఏ ఒక్క రాజకీయ పార్టీకి, ప్రభుత్వానికి, నాయకుడికి చెందినది కాదు. అది ప్రజలది, రైతులది, కార్మికులది, మహిళలది, గ్రామీణ పేదలది. పరస్పర విశ్వాసం, సమానత్వం, ప్రజాస్వామ్యం, స్వచ్ఛంద భాగస్వామ్యం అనే విలువలపై నిర్మితమైన వ్యవస్థ ఇది. నెహ్రూ ఆలోచనలను గౌరవించడం అంటే ఆయన రాజకీయ విధానాలన్నింటినీ అంగీకరించడం కాదు. దేశ నిర్మాణంలో ఆయన చేసిన చారిత్రక కృషిని నిష్పాక్షికంగా గుర్తించడం. అదే ప్రజాస్వామిక సంస్కృతి. సహకార రంగాన్ని విస్తరించాలని, 'సహకార్ సే సమృద్ధి' సాధించాలని కేంద్ర ప్రభుత్వం ఆకాంక్షిస్తున్నప్పుడు, ఆ ఉద్యమానికి బలమైన పునాదులు వేసిన నెహ్రూ సేవలను విస్మరించడం పరస్పర విరుద్ధమైన వైఖరి కాదా? జూన్ 29 నుంచి జూలై 6 వరకు కొత్త సహకార వారోత్సవాలను నిర్వహించడంతో పాటు నవంబర్ 14 నుంచి 20 వరకు నెహ్రూ స్మారక జాతీయ సహకార వారోత్సవాలను కూడా కొనసాగించవచ్చు.

షేక్ చాంద్‌పాషా పోరాటం, మానవత్వం యువతరానికి అంకితం చేసిన హృదయపూర్వక కవిత

-శీర్షిక: దేశం ప్రమాదంలో లేదు...

-దేశ యువత ప్రమాదంలో ఉంది!

ఒకప్పుడు తల్లి కళ్లలో మెరిసిన కలవు,
ఒకప్పుడు తండ్రి జీవితానికి ఆధారానివి,
నీ రాకతో ఆ ఇంట్లో వెలుగులు నిండేవి,
నేడు అదే బిడ్డ పరాయి దేశంలో దిక్కులేనివాడయ్యాడు.
ఉపాధి కోసం ఇంటిని విడిచి వెళ్లావు,
వేల ఆశలను కళ్లలో నింపుకుని వెళ్లావు,
తిరిగి వచ్చి సంతోషాలు పంచుతాననుకున్నావు,
తల్లి ఒడిని ఆనందాలతో నింపుతాననుకున్నావు.
కానీ పరాయి దేశపు గడ్డపై ఏమి దక్కింది?
విధి నీతో ఎలాంటి ఆట ఆడింది?
ఉద్యోగం లేదు, గౌరవం లేదు,
ప్రతి అడుగులోనూ ఒక కొత్త పరీక్షే ఎదురైంది.
ఎవరికి చెప్పాలి నీ నిస్సహాయత కథను?
ఎవరితో పంచుకోవాలి నీ కన్నీటి వ్యథను?
ఇంటివద్ద తల్లి ప్రతి క్షణం నీ కోసం ఎదురు చూస్తోంది,
కొడుకు రాక కోసం రోజులను లెక్కిస్తోంది.
ఎక్కడో కొడుకు నిస్సహాయుడు, ఎక్కడో తల్లి దిక్కులేనిది,
ఎక్కడో తండ్రి కళ్లలో ఎదురుచూపుల వేదన,
ఎక్కడో సోదరి చేతిలో రాఖీ పండుగ వెలవెల బోతోంది,
ఎక్కడో భార్య జీవితం అంధకారంలో మునిగి పోతోంది.
అప్పుడే మానవత్వపు ఒక దీపం వెలుగుతుంది,
కష్టాల్లో ఉన్నవారికి ఆప్తుడొకరు ఎదురవుతారు,
షేక్ చాంద్‌పాషా రూపంలో ఆశాకిరణం వస్తుంది,
విడిపోయిన ఆత్మీయులను మాతృభూమికి చేరుస్తుంది.
మతం చూడరు, కులం అడగరు,
బాధలోని బంధాలను మాత్రమే గుర్తిస్తారు,
ఒక తల్లి మాతృత్వానికి గౌరవం ఇస్తారు,
ఒక కుటుంబం కోల్పోయిన ఆశలను మళ్లీ చిగురింపజేస్తారు.
ఎన్ని ఇళ్లలోనో తిరిగి ఆనందాలను నింపారో,
ఎన్ని కళ్లలోనో మళ్లీ వెలుగులు నింపారో,
వారి పోరాటానికి అదే నిజమైన గుర్తింపు,
మానవత్వమే వారికి లభించే గొప్ప గౌరవం!
ఇతరుల కోసం జీవించడం నేర్పించే,
ఆ ఆలోచనకు, ఆ పట్టుదలకు నా వందనం,
తన దారిని సులభం చేసుకోవడం కంటే,
దారి తప్పిన మనుషులకు దారి చూపించే ఆ సేవకు నా సలాం!
కానీ ఓ యువకుడా! ఒక్కసారి ఆలోచించి అడుగేయి,
మెరిసేదంతా నిజమైన ప్రపంచమని నమ్మకుము,
తప్పుడు హామీల వలలో చిక్కుకోకుము,
నీ అమూల్యమైన జీవితాన్ని ఇలా పణంగా పెట్టకుము.
డబ్బు సంపాదించడం తప్పు కాదు,
కానీ డబ్బుకంటే విలువైన కానుక మరొకటి ఉంది కదా?
అవును! అది అమ్మానాన్నల ప్రేమ,
వారి ఆశీస్సులు, నీ కోసం వారి ఎదురుచూపులు.
వ్యసనాలకు దూరంగా ఉండు, నిజాయితీని అలవర్చుకో,
కష్టపడి పనిచేసే మార్గంలో ముందుకు సాగు,
పడిపోయినా మళ్లీ లేచి నిలబడు,
కానీ ఎప్పుడూ తప్పుడు మార్గంలో మాత్రం వెళ్లకు.
నీ వెనుక ఒక కుటుంబం నిలబడి ఉంది,
నీతోనే వారి కలల ప్రపంచం ముడిపడి ఉంది,
నీ చిరునవ్వులోనే తల్లి ఆనందం ఉంది,
నువ్వు ఉండటమే తండ్రి జీవితానికి ఆధారం!
దేశ సరిహద్దులనే కాదు కాపాడాల్సింది,
యువతరం ఆశలను కూడా కాపాడాలి,
కేవలం ఎత్తైన భవనాలనే నిర్మించకూడదు,
యువత జీవితాలను కూడా తీర్చిదిద్దాలి.
విద్య అందాలి, మంచి సంస్కారాలు కలగాలి,
ప్రతి యువకుడికి గౌరవం, ఉపాధి లభించాలి,
ప్రతి చేతిలో ఒక నైపుణ్యం, ప్రతి కంటిలో ఒక కల ఉండాలి,
ప్రతి ఇంటిలో ఆనందాల సొంత లోగిలి ఉండాలి.
షేక్ చాంద్‌పాషా సందేశాన్ని ఆచరిద్దాం,
దారి తప్పిన యువతకు సరైన మార్గం చూపిద్దాం,
ద్వేషం కాదు, మానవత్వపు దీపాన్ని వెలిగిద్దాం,
ప్రతి కష్టంలో ఒకరికొకరం తోడుగా నిలుద్దాం.



రండి! అందరం కలిసి ఒక సంకల్పం చేద్దాం,
యువతరానికి కొత్త దిశానిర్దేశం చేద్దాం,
ఏ బిడ్డా పరాయి దేశంలో నిస్సహాయుడిగా మిగల కూడదు,
ఏ తల్లి ఒడీ తన బిడ్డ కోసం ఎదురుచూస్తూ కన్నీరు పెట్టకూడదు.
ఎందుకంటే దేశానికి అసలైన గుర్తింపు యువతే,
వారి కలల్లోనే నూతన భారతదేశం ఉంది,
యువత సురక్షితంగా, విద్యావంతంగా, ఆత్మగౌరవంతో ఎదిగినప్పుడే,
మన భారతదేశం సుభిక్షంగా, మహోన్నతంగా వెలుగొందుతుంది!
దేశం ప్రమాదంలో లేదు, దేశ యువత ప్రమాదంలో ఉంది,
వారి కళ్లలోని కలలు నేడు పోరాటాల వలయంలో చిక్కుకున్నాయి.
రండి! అందరం కలిసి వారి కలలకు కొత్త రెక్కలిద్దాం,
దారి తప్పిన ప్రతి యువకుడికి సరైన దిశానిర్దేశం చేద్దాం.
మానవత్వం కోసం జరుగుతున్న ఈ పోరాటానికి నా హృదయపూర్వక వందనం...

-డా. గణేష్ తుకారాం పుండే
పుణే, మహారాష్ట్ర మొబైల్ నంబర్: 9158484894

S&R హ్యూమన్ రైట్స్ & యాంటీ కరప్షన్ అసోసియేషన్ 3వ రాష్ట్రస్థాయి సమావేశం

హైదరాబాద్ తెహెల్కా న్యూస్ నవంబర్ 14,:

హబ్సిగూడ మెట్రో స్టేషన్ సమీపంలోని కినరా గ్రాండ్ హోటల్‌లో S&R హ్యూమన్ రైట్స్ ఁ యాంటీ కరప్షన్ అసోసియేషన్ తెలంగాణ వింగ్ ఆధ్వర్యంలో 3వ రాష్ట్రస్థాయి సమావేశం సంస్థ సభ్యుల సమక్షంలో నిర్వహించారు. ఈ సమావేశానికి సంస్థ ఫౌండర్ ఁ డైరెక్టర్స్ దక్కుమళ్ల సాల్మన్ రాజు , శానం రవికుమార్ , మరియు డీకోల్లు. జోషప్ నేషనల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ,తెలంగాణ రాష్ట్ర చైర్మన్ కొండ ప్రవీణ్ , వైస్ చైర్మన్ వందనపు సామ్రాట్ గుప్తా , కొల్లూరు స్వరూప ,పెనుమల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి చింత సుందరం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ కార్యక్రలాపాలు, మానవ హక్కుల పరిరక్షణ, అవినీతి నిర్మూలన, ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడం, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వంటి అంశాలపై సభ్యుల మధ్య చర్చ జరిగినది.



రాష్ట్రవ్యాప్తంగా సంస్థను మరింత బలోపేతం చేస్తూ, ప్రజలకు సేవలందించేందుకు సభ్యులందరూ సమన్వయంతో పనిచేయాలని ఈ సమావేశంలో డైరెక్టర్స్ తెలియపరిచారు. S&R హ్యూమన్ రైట్స్ & యాంటీ కరప్షన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశం సంస్థ భవిష్యత్ కార్యాచరణకు వేదికగా నిలిచింది. ఈ సమావేశంకు రాష్ట్ర జిల్లా సభ్యులు బేబీ మేరీ, ధనలక్ష్మి, అరుణ్, భూమేశ్వర్, రాములు, జగన్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

మారుపాక రజిత ఆరోపణలు అవాస్తవం, నిరాధారం

-ఏడేళ్ల న్యాయపోరాటం తర్వాత హైకోర్టు తీర్పును వక్రీకరించడం తగదు

-భూమి వివాదానికి రాజకీయ, మతపరమైన రంగు పులమడం వెనుక కుట్ర కోణం ఉంది

-అసలు పట్టాదారు వారసుడిని నేనే, మా వద్ద పూర్తి ఆధారాలున్నాయి : మారుపాక రాజు

కోరుట్ల తెహెల్కా న్యూస్ నవంబర్ 14,:

మారుపాక రజిత చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవం, నిరాధారమని, వాటి వెనుక కొందరి రాజకీయ ప్రేరేపిత కుట్ర దాగి ఉందని మారుపాక రాజు పేర్కొన్నారు. భూమి వివాదంతో ఎలాంటి సంబంధం లేని రాజకీయ నాయకులను, మతప రమైన అంశాలను ఉద్దేశపూర్వకంగా ప్రస్తా విస్తూ అసలు విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా మారుపాక రాజు మాట్లాడుతూ మారు పాక రజిత తనకు చిన్నమ్మ వరుస అవుతుందని, ఆమె భర్త మల్లేశంకు సంబంధించిన సొంత భూమిని గతంలోనే విక్రయించుకున్నారని తెలిపారు. అప్పట్లో వారి ఆర్థిక పరిస్థితిని గమనించిన తమ తాత మానవతా దృక్పథంతో తమ సొంత ఇంటిలో నివాసం ఉండేందుకు కొంత స్థలం కల్పించారని వివరించారు. అయితే కొంతకాలం తర్వాత ఇంటితో పాటు ఖాళీ స్థలాన్ని కూడా స్వాధీనం చేసుకోవాలనే ఉద్దేశంతో వివాదం మొదలైందని ఆరోపించారు. తమ తాతకు సంబంధించిన భూమికి తానే అసలు పట్టాదారు వారసుడినని, కుటుంబ అవసరాల నిమిత్తం తన సొంత భూమిలో కొంత భాగాన్ని కులబాంధవులకు విక్రయించానని, ప్రస్తుతం కూడా తనకు 153 గజాల ఖాళీ స్థలం మిగిలి ఉందని రాజు తెలిపారు. తాను విక్రయించిన స్థలంలో అప్పటి భూమాఫియాదారుడు, ప్రస్తుత వార్డు కౌన్సిలర్ ప్రోద్బలంతో మారుపాక రజిత, మల్లేశం అక్రమ నిర్మాణానికి పూనుకున్నారని ఆరోపించారు. ఈ నిర్మాణంపై మున్సిపల్ అధికారులకు, కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా అధికారులు నిర్మాణ పనులను నిలిపివేశారని, అయినప్పటికీ రాత్రికి రాత్రే నిర్మాణాన్ని పూర్తి చేసి స్థలాన్ని స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేశారని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై న్యాయం కోసం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించామని, తమ వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించిన అనంతరం ఏడేళ్ల సుదీర్ఘ న్యాయపోరాటం తర్వాత హైకోర్టు తీర్పు వెలువడిందని తెలిపారు. హైకోర్టు తీర్పులోని అసలు అంశాలను పక్కనపెట్టి, రాజకీయ కక్షలు, వ్యక్తిగత విభేదాల నేపథ్యంలో తీర్పును వక్రీకరించడం సరికాదన్నారు. ఈ భూమి వివాదంతో సంబంధం లేని వ్యక్తులను ఉద్దేశపూర్వకంగా ఇందులోకి లాగుతూ మతపరమైన రంగు పులమడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఒక రాజకీయ పార్టీకి లేదా మతానికి చెందిన వ్యక్తిని అనవసరంగా వివాదంలోకి లాగి వ్యక్తిగతంగా బద్నాం చేయడం తగదన్నారు.



చట్టబద్ధంగా ఒకరి నుంచి భూమిని కొనుగోలు చేసి, దానిపై లాభం పొందుతూ మరొకరికి విక్రయించడం నేరమా? అలా చేయడాన్ని భూ కబ్జాగా చిత్రీకరించడం ఎంతవరకు సమంజసమని రాజు ప్రశ్నించారు. చట్టబద్ధమైన కొనుగోలు, విక్రయాలు ఒకటైతే, ఇతరుల భూమిని అక్రమంగా ఆక్రమించుకోవడం మరొకటని, ఈ రెండింటి మధ్య ఉన్న తేడాను విమర్శలు చేస్తున్నవారు గుర్తించాలని సూచించారు. న్యాయస్థానాల తీర్పులను రాజకీయాలకు, మతపరమైన వివాదాలకు వేదికగా మార్చకూడదని, విమర్శలు చేయాలనుకుంటే వాస్తవాలు, ఆధారాల ఆధారంగా మాట్లాడాలని హితవు పలికారు. వ్యక్తిగత కక్షలతో తనను, తన కుటుంబాన్ని అన్యాయంగా బద్నాం చేయవద్దని కోరారు. పూర్తి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, వాస్తవాలను తెలుసుకున్న తర్వాతే ఈ వ్యవహారంపై మాట్లాడాలని మారుపాక రాజు స్పష్టం చేశారు.

శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ 23వ సంవత్సర వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అరికెపూడి గాంధీ

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 14



శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వీధిలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం 23వ సంవత్సర వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులు శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తెలంగాణ రాష్ట్ర పీఏసీ చైర్మన్ ప్రత్యేక పూజలు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో కూకట్పల్లి పోలీస్ ఇన్స్పెక్టర్ డి స్వామి గౌడ్ ఎస్సైలు రవీందర్ రెడ్డి మహిళా ఎస్సైలు స్రవంతి స్వాతి మాజీ కార్పొరేటర్ రోజా దేవి గొట్టుముక్కుల పెద్ద భాస్కర్ రావు వెంకట్రావు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు దేవాలయ కమిటీ అధ్యక్షులు జి రవీందర్ కుమార్ లావణ్య దంపతులు పాల్గొని ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు, అదేవిధంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి సునీత దంపతులు పెద్దమ్మ దేవాలయంలో అన్న ప్రసాద కార్యక్రమము ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కార్యదర్శి జి రామచంద్రరావు కాలనీవాసులు చంగల్ రెడ్డి లక్ష్మీనారాయణ, శ్రీధర్, జి ప్రసాద్, వెంకటేశ్వరరావు, కిషోర్, పురుషోత్తం, సుధాకర్, ఆర్ కార్తీక్ స్వామి అశ్విత్ నందు సాయి భార్గవ్ సుబ్బారెడ్డి, మహేందర్, శ్రీనివాస్ రెడ్డి, మహిళలు లావణ్య, ఉష, సుహాసిని, మంజుల, లక్ష్మి, అన్నపూర్ణ, కరుణ, పద్మజ, శ్రీలత, సునీత తదితరులు పాల్గొని అన్న ప్రసాద కార్యక్రమం వేలాది మందికి భక్తులకు అన్న ప్రసాదం నిర్వహించారు ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అష్ట ఐశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఆరోగ్యంతో ఉండాలని అమ్మవారిని ఎమ్మెల్యే తెలిపారు కాలనీవాసులకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కి పోలీసు అధికారులకు కాలనీవాసులకు కమిటీ సభ్యులకు భక్తులకు పేరు పేరునా దేవాలయ అధ్యక్షులు జి రవీందర్ కుమార్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జే పురంధర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

గిగ్ వర్కర్ల హక్కులు సంక్షేమం కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి సంఘీభావం కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ : నవంబర్ 14 : తెహెల్కా న్యూస్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ పిలుపు మేరకు గిగ్ వర్కర్ల హక్కులు సంక్షేమం మరియు వారి సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన బైక్ ర్యాలీలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన 200 మందికి పైగా గిగ్ వర్కర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ర్యాలీని కొలన్ హన్మంత్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. గత అనేక సంవత్సరాలుగా వివిధ సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్న గిగ్ వర్కర్ల కష్టాలను గుర్తించి, వారి సమస్యలు, బాధలను స్వయంగా ఆలకించి, వారికి అండగా నిలుస్తున్న రాహుల్ గాంధీ పట్ల గిగ్ వర్కర్లు హర్షం వ్యక్తం చేశారు గిగ్ వర్కర్ల హక్కుల పరిరక్షణ, మెరుగైన పని పరిస్థితులు, భద్రత మరియు సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు గిగ్ వర్కర్ల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్న రాహుల్ గాంధీ అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు సహకరించి, ర్యాలీని విజయవంతం చేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి గిగ్ వర్కర్లు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండ -- కూన శ్రీనివాస్ గౌడ్

-రూ. 4.20 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కుత్బుల్లాపూర్ : నవంబర్ 14 : తెహెల్కా న్యూస్



కుత్బుల్లాపూర్ షాపూర్ నగర్ అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంర్ఫ్) ఆపన్నహస్తంగా నిలుస్తోందని మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, కూన కృష్ణ మహాలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కూన శ్రీనివాస్ గౌడ్ అన్నారు అనారోగ్య కారణాలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందిన సైదు రత్న, శ్రీనివాస్, దుగ్యాల రామారావు,రుబీనా, కుర్ర సుశీల, నందిమోని మహేష్, వి. నాగేష్లకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన మొత్తం రూ.4 లక్షల 20 వేల విలువైన చెక్కులను ఈరోజు షాపూర్ నగర్లోని తన నివాసంలో కూన శ్రీనివాస్ గౌడ్ బాధిత కుటుంబాలకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ వైద్య ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందని పేర్కొన్నారు. ఆపద సమయంలో ప్రభుత్వం అందించే ఈ ఆర్థిక సహాయం బాధిత కుటుంబాలకు ఎంతో ఊరటని స్తుందని తెలిపారు ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రాధాన్య తనిస్తూ అర్హులైన బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి అందేలా కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిధుల మంజూరుకు ప్రత్యేక చొరవ చూపిన జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ప్రజలకు కష్టకాలంలో అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా తన వంతు కృషి నిరంతరం కొనసాగిస్తానని కూన శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్ మరియు నాయకులు ప్రసాద్, తోసిఫ్, కుమ్మరి శంకర్ తదితరులు పాల్గొన్నారు

జడ్పీహెచ్ఎస్ తుక్కుగూడ విద్యార్థినులకు రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో అవకాశం

తెహెల్కా రంగారెడ్డి జిల్లా నవంబర్ 14 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:



జడ్పీహెచ్ఎస్ తుక్కుగూడ పాఠశాలకు చెందిన నలుగురు ప్రతిభావంతులైన విద్యార్థినులు అండర్-14 హాకీ విభాగంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై పాఠశాలకు, గ్రామానికి,రంగారెడ్డి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు.కామారెడ్డిలో నిర్వహిస్తున్న 70వ రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్.జి.ఎఫ్.ఐ) తరఫున రంగారెడ్డి జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

-రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులు:

1.డి.అనుప్రియ -- 6వ తరగతి
2.ఎం.పింకీ -- 6వ తరగతి
3.వి.సుప్రియ -- 6వ తరగతి
4.ఎస్.రమ్యశ్రీ -- 7వ తరగతి

ఈ సందర్భంగా విద్యార్థినులను జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి,ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ భవాని వెంకట్ రెడ్డి,కౌన్సిలర్ జాపాల సుధాకర్తో పాటు ఏఏపీసీ చైర్మన్ వనిత వెంకటేశ్ కూడా పాల్గొని విద్యార్థినులను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో క్రీడా ప్రతిభ దాగి ఉందని,సరైన ప్రోత్సాహం,శిక్షణ,అవకాశాలు కల్పిస్తే విద్యార్థులు రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించగలరని పేర్కొన్నారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జాతీయస్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, సీనియర్ క్రీడాకారులు, ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు పాల్గొని విద్యార్థినుల విజయంపై హర్షం వ్యక్తం చేశారు.ఈ విజయానికి కృషి చేసిన క్రీడాకారిణులకు, ప్రోత్సహించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు, కోచ్లకు ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు

-జనగామ గ్రంథాలయ చైర్మన్ రాంబాబు

(జనగామ నవంబర్14 తెహెల్కా న్యూస్ ప్రతినిధి సాగర్)



జనగామ జిల్లా కేంద్రంలోని59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు పాల్గొన్న గ్రంథాలయా చైర్మన్ రాంబాబు అనంతరము వారు మాట్లాడుతూ గ్రంథాలయ ప్రాముఖ్యత, పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాభివృద్ధి, విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు నిర్వాహకులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

శ్రీ సీతారామాంజనేయ స్వామి సహిత సంతోషి మాత దేవాల యంలో అన్న ప్రసాదం

తెహెల్కా న్యూస్ భువనగిరి 14-11-2026.



శ్రీ సీతారామాంజనేయ స్వామి సహిత సంతోషిమాత దేవాలయంలో ఈ రోజు అన్న ప్రసాదమునకు సహకరించిన దాతలు డొప్ప హరికృష్ణ కూరగాయలు, ఇట్టబోయిన రాజు మంచినీళ్ళ దాత శ్రావణ్ కుమార్ నాయుడు 1000 ఒక రూపాయి ఇవ్వడం జరిగింది. దాతలకు ఆభక్త ఆంజనేయ స్వా మి కృపా కటాక్షాలు ఆయురారోగ్య ఐశ్వర్యం కలగాలి. ఈకార్య క్రమంలో పూజారులు, దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.

తీన్మార్ మల్లన్న పై అత్య యత్నం జరగడని ట్రీవంగా ఖండించిన భాశెట్టి నర్సింగరావు

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 14



తీన్మార్ మల్లన్న పై అత్య యత్నం జరగడని ట్రీవంగా ఖండించిన తెలంగాణ బీసీ వికాస్ సమితి అధ్యక్షులు భాశెట్టి నర్సింగరావు, ఇది అమానుషం ప్రజా స్వామ్యంగా పాద యాత్ర చేసూతుంటే మల్లన్న పై ఈ విదంగా భౌతికంగా దాడి చేసి అంతమందించాలని చేసే ప్రయత్నం ఇది, ఇది మంచిది కాదు బావుజనులు వాస్తవం తెలుసు కుంటున్నారు, మల్లన్న భౌజనులపై జరుగుతున్న అన్యాయం పై ప్రజలకు తెలియ పరస్తన్నాడు, ప్రజలను చైతన్య పరిస్తున్న ఈ సమయములో మల్లన్ను అంతమోదించాలని కొంతమంది ప్రయత్నం చేస్తన్నారు, కావున ముఖ్యమంత్రి మల్లన్నకు రాక్షక సిబంద్దిని పెంచాలని కోరుతున్నాం.

అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులతో కలిసి బాలల దినోత్సవ వేడుకలు జరుపుకున్న ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 14

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని సిక్ బస్తీ, జన్మభూమి కాలనీ, దాత్తత్రేయ కాలనీ, సుభాష్ చంద్ర బోస్ నగర్, రాజీవ్ గాంధీ నగర్, తారకరం నగర్, ఇందిరా హిల్స్, షంషిగూడ, మహంకాళి నగర్ తదితర ప్రాంతాల్లోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి చిన్నారులతో బాలల దినోత్సవ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య చిన్నారులకు స్వీట్లు, చాక్లెట్స్ పంపిణీ చేసి వారి ముఖాల్లో చిరునవ్వులు నింపారు. అదేవిధంగా చిన్నారుల సంరక్షణ, విద్యాభివృద్ధి కోసం నిరంతరం అంకితభావంతో సేవలందిస్తున్న అంగన్వాడీ టీచర్లను శాలువాలతో ఘనంగా సన్మానించి, స్వీట్ బాక్సులు అందజేసి వారి సేవలను అభినందించిన బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ చిన్నారుల ఆనందమే సమాజానికి నిజమైన సంపద. భావి భారత పౌరులైన పిల్లల భవిష్యత్తు కోసం అంగన్వాడీ టీచర్లు అందిస్తున్న సేవలు అభినందనీయం, ఆదర్శనీయం, అని పేర్కొన్నారు.

నోబుల్ హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు-- కరస్పాండెంట్ బైరుకొండల్ రెడ్డి

తెహెల్కా రంగారెడ్డి జిల్లా నవంబర్ 14ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:



కందుకూరు ఎక్స్ రోడ్స్లోని నోబుల్ హైస్కూల్లో నవంబర్ 14న భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహి ంచారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బైరుకొండల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులే దేశ భవిష్యత్తు అని పేర్కొన్నారు. నాణ్యమైన విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సేవాభావాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను గుర్తించి, ఆత్మవిశ్వాసంతో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. చిన్నారుల ఆటపాటలు,నృత్యాలు,వివిధ ప్రదర్శనలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.ఈ కార్యక్రమంలోపాఠశాల కరస్పాండెంట్ బైరుకొండల్ రెడ్డి,ప్రిన్సిపాల్ ఎం.మంజుల సంపత్ రెడ్డి,ఇన్చార్జ్ బి.లావణ్య,బి. రాంచంద్రా రెడ్డి,ఉపాధ్యాయ బృందం, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పేద ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

-ఆపదలో ఉన్న కు టుంబాలకుఆర్థిక భరోసా
-సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య.

తెహెల్కా న్యూస్ భువనగిరి 14-11-2026.

యాదగిరిగుట్ట పట్టణంలోని లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్‌లో ఆలేరు నియోజకవర్గంలోని 8 మండలాలకు చెందిన సుమారు 850 మంది అర్హులైన లబ్ధిదారు లకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు శాస నసభ్యులు బీర్ల అయిలయ్య పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. నిరుపేద, మధ్యతరగతి కుటుం బాలకు అనారోగ్యం వచ్చినప్పు డు వైద్య ఖర్చులు భరించడం ఎంతో కష్టంగా మారుతుందని, అలాంటి క్లిష్టపరిస్థితుల్లో ముఖ్య మంత్రి సహాయ నిధి బాధిత కు టుంబాలకు ఎంతో అండగా ని లుస్తుందని పేర్కొన్నారు.ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్కరూ మెరుగైన వైద్యం పొంద కుండా ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అర్హులైన బాధి తులకు ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం,ఆరోగ్యపరి రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇ స్తోందని అన్నారు. ప్రజల కష్టాల ను గుర్తించి,అర్హులైన ప్రతిఒక్కరి కీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.ఆలేరు నియోజ కవర్గంలోని 8 మండలాలప్రజలకుఅందుబాటు లో ఉంటూ వారి సమస్యల పరి ష్కారానికి నిరంతరం కృషి చేస్తా నని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రజలకు ఏ సమ స్య వచ్చినా తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు



అందుకు న్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,తమకు అండగా నిలిచి సహాయ నిధి మంజూరు కు కృషి చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి కృతజ్ఞతలు తెలి పారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికా రులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.


బంగారం ధరలు


manepally®
Jewellers Pvt. Ltd.
trusted legacy since 1890
MANEPALLY DIGITAL GOLD APP
Google play App Store
GOLD & SILVER RATES

24 kt	₹	1,37,620	10gms
22 kt	₹	1,26,150	10gms
SILVER	₹	1,82,900	1kg

Contact: 6309 111299 | 99120 10888

రాజ్యాంగ దినోత్సవం సందర్భం గా 'రాజ్యాంగ సంపర్క యాత్ర' నిర్వహణకు రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతి కిరణ్ పిలుపు

తెహెల్కా న్యూస్ భువనగిరి 14-11-2026.

రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షుడు క్రాంతి కిరణ్ ముఖ్య అతిథిగా హాజరైన సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కమిటీ ని ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా ఇన్‌ఛార్జ్ నరసింహ,జిల్లా అధ్యక్షుడు చెరుకు వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ కమిటీనియామ క కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతి కిరణ్ మాట్లాడుతూ. ఈ నెల 26వ తేదీన జరగనున్న రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్క రించుకుని జిల్లా వ్యాప్తంగా 'రా జ్యాంగ సంపర్క యాత్ర' నిర్వ హించాలని కార్యకర్తలకు,నాయ కులకు సూచించారు.రాజ్యాంగ విలువలను, హక్కులను ప్రజల్లో కి విస్తృతంగా తీసుకెళ్లేలా ఈ యాత్రను విజయవంతం చేయా లని ఆయన పిలుపునిచ్చారు.

-నూతన జిల్లా కమిటీ సభ్యులు :

బండారి లోకేష్ ఉపాధ్యక్షుడు, మేడి సాగర్



ఉపాధ్యక్షుడు,కాను కుంట్ల రమేష్ కోటి జిల్లా ప్రధాన కార్యదర్శి,ఎరుపుల శివప్రసాద్ జిల్లా ప్రధాన కార్య దర్శి, దాసరి స్వామి కార్యదర్శి,నియమిస్తూ నియామక పత్రాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యద ర్శి మేడికోటేష్, పట్టణఅధ్యక్షుడు రత్నప ్రరం బలరాం 19వ వార్డ్ కౌన్సిలర్ బండారు స్వర్ణ లత, పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణ చారి,బీజేపీఎం పట్టణ అధ్యక్షు లు పవన్ కుమార్,పాల్గొన్నారు.

పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా వై. నాగిరెడ్డి బాధ్యతల స్వీకరణ

హైదరాబాద్, నవంబర్ 14 తెహెల్కా న్యూస్ :



తెలంగాణ పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ వైస్-ఛైర్మన్ ఉ ఎండీగా, తూనికలు కొలతల శాఖ కంట్రోలర్‌గా వై. నాగిరెడ్డి, ఐపీఎస్ బాధ్యతలు స్వీకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లు ఎలాంటి ఇబ్బంది లేకుండా సాఫీగా జరగడమే తొలి ప్రాధాన్యత అన్నారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణ, కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు తరలించడం, నిల్వ, సరైన తూకం, పారదర్శక రికార్డులు, సకాలంలో చెల్లింపులపై దృష్టి పెడతామన్నారు.కస్టమ్ మిల్లింగ్‌పై మాట్లాడుతూ మిల్లులకు ఇచ్చిన ధాన్యం ప్రభుత్వ ఆస్తి అని, ప్రతి గింజకు లెక్క ఉండాలని స్పష్టం చేశారు. మిల్లుల వారీగా బకాయిలపై సమీక్ష జరుపుతామని, ఉద్దేశపూర్వకంగా ధాన్యం పక్కదారి పట్టించినా, తప్పుడు లెక్కలు చూపినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ గౌరవంగా అందాలన్నారు. రేషన్ కార్డుల తప్పులు సరిదిద్దడం, బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వల అరికట్టడం, పెట్రోల్ బంకుల్లో కచ్చితమైన కొలతలు ఉండేలా చర్యలు తీసుకుంటామని, నిజాయితీగా పనిచేసే అధికారులకు పూర్తి మద్దతు ఉంటుందన్నారు.

వడపర్తి ఇందిరమ్మ ఇళ్ల వివాదం పై బిఆర్ఎస్ నాయకులకు కౌంట ర్ ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు

తెహెల్కా న్యూస్ భువనగిరి 14-11-2026.

భువనగిరి మండలం వడపర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కేటా యింపుల వ్యవహారం రాజకీయ వివాదానికి దారితీస్తోంది. అర్హులైన పేదలకు కాకుండా కాం గ్రెస్ నాయకులకు అనుకూలమై న వారికి ఇళ్లు కేటాయిస్తున్నార ని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పు కుంటేనే ఇల్లు ఇస్తామని చెబుతు న్నారంటూ ఇటీవల గ్రామస్థులు ఆరోపణలుచేసిన విషయం తెలి సిందే.ఈ ఆరోపణలనుఖండిస్తూ గ్రామానికిచెందిన కాంగ్రెస్ నాయ కులు మీడియాసమావేశం నిర్వ హించి తమ వాదనను వినిపిం చారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయ కులు మాట్లాడుతూ.. గ్రామంలో మొత్తం ఇంది రమ్మ ఇళ్ల కోసం 140 దరఖాస్తులు రాగా మొదటి విడతలో 21 ఇందిరమ్మ ఇళ్లు కే టాయించారని ,తాజాగామరో10 ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. అయితే గ్రామంలో ఇళ్ల అవసరం ఎక్కువగా ఉండటంతో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ఆయన సూచనల మేరకు గ్రామ పంచాయతీవద్ద గ్రామసభ ఏర్పా టు చేసి,సర్పంచ్,వార్డుసభ్యులు గ్రామశాఖ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుల సమక్షంలో ఇళ్ల అవ సరంఉన్న కుటుంబాలను గుర్తిం చి లబ్ధిదారులను ఎంపిక చేసిన ట్లు వివరించారు.ఇళ్ల కేటాయింపుల్లో ఎలాంటి రాజకీయ వివక్షకు తావులేదని, నిజంగా ఇళ్లు అవసరమైన పేద కుటుంబాలకే ప్రాధాన్యత ఇచ్చా మని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు.అయితే కొంతమంది రా జకీయ నాయకులు వెనుకఉండి గ్రామస్థులను రెచ్చగొడుతూ కాం గ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ప్రచా రం చేయిస్తున్నారని ఆరోపించా రు.గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికాం ంలో ఉన్న సమయంలో కూడా గ్రామంలో ఇళ్ల కేటాయిం పులు జరిగాయని,అప్పట్లో స్థాని క సర్పం చ్‌ను సంప్రదిం చకుండా నే లబ్ధిదారులను ఎంపిక చేసిన సందర్భాలు ఉన్నాయని కాంగ్రెస్ నాయకులు గుర్తుచేశారు. అయినప్పటికీ గ్రామానికి ఇళ్లు వస్తున్నాయనే ఉద్దేశంతో తాము అప్పట్లో ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదన్నారు. ఇప్పుడు మాత్రం కాంగ్రెస్ ప్రభు త్వంపై బురదజ ల్లేందుకు కొంద రు ప్రయత్ని స్తున్నారని విమర్శిం చారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నఉచిత విద్యుత్,సన్న బియ్యం వంటి సంక్షేమ పథకాల తో ప్రజలకు లబ్ధి చేకూరుతోంద ని,ఈ అభివృద్ధిని చూసి ఓర్వలే కే ప్రతిపక్ష నాయ కులు ప్రభుత్వా న్ని అప్రతిష్టపాలుచేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై ఎవరి కైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ సర్పంచ్‌కు లేదా ఎమ్మెల్యేకు ఆ ధారాలతో వినతిపత్రం అందిం చాలని సూచించారు. ఇళ్ల కేటాయింపులపై అనుమా నాలుంటే విచారణకు సిద్ధమని, ఎవరు అర్హులు, ఎవరు అనర్హులో అధికారుల పరిశీలనలో తేలు తుందని కాంగ్రెస్ కార్యకర్తలు పేర్కొన్నారు. గ్రామ సమస్యలను రాజకీయాలకు ఆపాదించకుం డా పేదలకు సంక్షేమ పథకాలు అందేలా సహకరిం



చాలని కోరారు.అయితే ఇటీవల గ్రామస్థులు చే సిన ఆరోపణలు,తాజాగా కాంగ్రె స్ నాయకులు ఇచ్చిన వివరణ తో వడపర్తిలో ఇందిరమ్మ ఇళ్ల వ్యవహారం చర్చనీయాంశంగా మారడంతో కాంగ్రెస్ నాయకులు స్పందిస్తూప్రభుత్వ పరంగా సమ గ్ర విచారణ జరిగిన తరువాతే అ ర్హులైన పేదప్రజలకుఇందిరమ్మ ఇ ల్లు కేటాయిం చాలాని తెలిపారు. అదేవిధంగా గ్రామస్థులు ఎవరు అధైర్య పడొద్దని విడతల వారిగా అర్హులైన వారం దరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ భువనగిరిడివిజన్ ఎలి మినేటి కృష్ణ రెడ్డి,తోటకూర నురే ష్,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ముడుగుల ఆనంద్,వార్డు సభ్యు లు కంకురి శ్రీకాంత్,మెడబోయి న బాలయ్య,ముడుగుల రమేష్, జూపల్లి శేఖర్, మాడబోయిన బా లస్వామి,బొబ్బిలి జగత్,గ్రామ స్థులు మెడబోయిన ఆంజనేయు లు,దుసరి రమేష్, ఎర్ర మహేష్, ఇస్తారి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదా రులు పలువురు పాల్గొన్నారు.

భారత్ సమ్మిట్ పేరుతో దేశ వ్యతిరేక శక్తులకు ఆతిథ్యం ఇవ్వడం దుర్మార్గం-బీజేవైఎం కర్రెడ్ల నరేందర్ రెడ్డి



తెహెల్కా రంగారెడ్డి జిల్లా నవంబర్ 14ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్ పేరుతో దేశ వ్యతిరేక శక్తులకు వేదిక కల్పించడాన్ని భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) కేశంపేట మండల నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సమ్మిట్‌కు హాజరవుతున్న రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనను నిరసిస్తూ హైటెక్స్ సిటీ వద్ద శాంతియుతంగా ధర్నా నిర్వహించాలని బీజేవైఎం నిర్ణయించిందని తెలిపారు.అయితే ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల ద్వారా ముందస్తు అరెస్టులకు పాల్పడటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని విమర్శించారు.ఈ క్రమంలో బీజేవైఎం కార్యకర్తలు రావుల రాకేష్,కర్రెడ్ల నరేందర్ రెడ్డి,రోల్లు రమేష్,వినోద్ నాయక్‌లను పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.రాహుల్ గాంధీని ప్రశ్నిస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు భయమని వారు ప్రశ్నించారు. యువత గొంతును నొక్కాలని చూస్తే బీజేవైఎం భయపడదని,ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేసిన తర్వాతే రాహుల్ గాంధీ రాష్ట్రంలో పర్యటించాలని డిమాండ్ చేశారు.అమలు చేయని హామీలతో తెలంగాణకు ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారని ప్రశ్నించారు.

సేవాదళ్ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ137 వ జయంతి

తెహెల్కా న్యూస్ భువనగిరి 14-11-2026.

స్వతంత్ర సమరయోధుడు భార త మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ137వ జయంతిసందర్భం గా పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ మాటూరు రాజుగారికి సన్మానం సేవాదళ్ ఆధ్వర్యంలో నిర్వహిం చడం జరిగింది. పిసిసి జనరల్ సెక్రెటరీ ప్రమోద్ కుమార్ రాష్ట్ర సేవాదళ్ సెక్రెటరీ పిట్టల బాల రాజు మాట్లాడుతూ పేద మధ్య తరగతి కుటుంబాలకు విద్యార్థు లకుచదువుకోవాలని ప్రోత్సహిం చి చదువుకుంటే భవిష్యత్తు ఉం టుంది.పిల్లల తల్లిదం డ్రులకు పి ల్లల చదువుకోవాలని ప్రోత్సహిం చి బడికి తీసుకొచ్చి వారు అవస రాలు సహాయం చేసిన వారు భు వనగిరి నియోజవర్గ ప్రాంతాలలో టీచర్గా పనిచేసినారూమాటూరు రాజు వారికి ఘనంగా సన్మానం రాష్ట్ర సేవాదళ్ సహాయ కార్యద ర్శి సామ లరవీందర్.పడేగల ప్రదీ ప్.జిల్లా కోర్ట్ సూపర్డెంట్ మాజీ బాలేశ్వరం,డాకూరి ప్రకాష్,గ్యాస్ చిన్న.గుత్తి శివుడు.పుట్ట శివకు మార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కీర్తిశేషులు బొడ్డుపల్లి జనార్ధన్ సేవలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు

ఎల్.బి.నగర్,నవంబర్ 14,తెహెల్కా న్యూస్‌ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

నాగోల్ శ్రీ శ్రీ ఈదమ్మ మాత దేవాలయ కమిటీ ఫౌండర్ చైర్మన్ మరియు నాగోల్ రజక సంఘం సీనియర్ నాయకులు బొడ్డుపల్లి జనార్ధన్ అనారోగ్య కారణాలవల్ల ఇటీవల చనిపోవడం జరిగింది వారి యొక్క సంతాప కార్యక్రమాన్ని నాగోల్ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిం చారు ఈ యొక్క కార్యక్రమానికి పౌడర్ కమిటీ నాగోల్ రజక సంఘం నాయకులు బొడ్డుపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రజక అభివృద్ధి సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి చుక్కయ్య విచ్చేసి వారి చిత్రపటానికి పూలమా లలు వేసి పుష్పాంజలి ఘటించారు, ఈ సంద ర్భంగా సంఘానికి, దేవాలయం అభివృద్ధికి, కార్యక్ర మాల నిర్వహణ కు వారు చేసిన సేవలను కొనియా డారు. ఈ యొక్క కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు మరియు రజక సంఘం నాయకులు మహిళలు పాల్గొనడం జరిగింది.



కూకట్పల్లి వై జంక్షన్ నందు రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేపీ నాయకులు

-ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం -- కొడిచెర్ల మహేందర్

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ నవంబర్ 14



బీజేపీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనను నిరసిస్తూ కూకట్పల్లి వై జంక్షన్ వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ కొడిచెర్ల మహేందర్ గారు పాల్గొని మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కనపెట్టి, రాష్ట్ర ప్రజల సమస్యలను గాలికి వదిలేసి, రాజకీయ ప్రయోజనాల కోసమే పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల కష్టార్జిత సంపదను, భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కానీ రాష్ట్రంలో భూముల వ్యవహా రాలు, వివాదాలు, ఆర్ఆర్ ట్యాక్స్ పేరుతో వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజల సంక్షేమం కంటే ఢిల్లీ పెద్దల రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తోందనే భావన ప్రజల్లో బలంగా వ్యక్తమవుతోందని పేర్కొన్నారు. అలాగే, ఎన్నికల సమయంలో 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల సమస్యలను పరిష్కరిస్తామని, అర్హులైన ప్రజలకు న్యాయం చేస్తామని, యూఎల్సీ భూముల సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రకటించిన 420 హామీల అమలు ఎక్కడుందని ప్రజలు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారని అన్నారు. హిమాయత్నగర్, అశోక్నగర్ ప్రాంతాలతో పాటు ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగులు, విద్యార్థులు మరియు తెలంగాణ ప్రజలను ఉద్దేశించి సభలు నిర్వహించి, అనేక హామీలు ఇచ్చిన రాహుల్ గాంధీ, ఆ హామీల అమలుపై సమాధానం చెప్పకుండా ఇప్పుడు తెలంగాణలో ఏ ముఖం పెట్టుకొని అడుగుపెడుతున్నారని కొడిచెర్ల మహేందర్ ప్రశ్నించారు. తెలంగాణ యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగులకు భరోసా, రైతులకు మద్దతు, మహిళలకు ఆర్థిక సహాయం, పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాటలతో కాలయాపన చేస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదని, తెలంగాణ ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ అధ్యక్షురాలు శ్రీమతి పండుగ జానకి, కైకలాపూర్ డివిజన్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, బాలానగర్ డివిజన్ అధ్యక్షులు కిరణ్, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు వేణుగోపాల్, బీజేపీ సీనియర్ నాయకులు అడ్వకేట్ శ్రీనివాస్, ఐలయ్య, రవి గౌడ్, ప్రశాంత్ రెడ్డి, కృష్ణ యాదవ్, ఓబీసీ మోర్చా నాయకురాలు తేజస్విని, శ్రీనివాస్ చారి, వినయ్, శివాచారి తో పాటు వివిధ డివిజన్లకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రత్యేక చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు నింపిన బాలల దినోత్సవ వేడుకలు

-మహేశ్వరం భవిత కేంద్రంలో ఘనంగా జాతీయ బాలల దినోత్సవం



తెహెల్కా రంగారెడ్డి జిల్లా నవంబర్ 14ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

మహేశ్వరం:జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహేశ్వరం వికలాంగుల పునరావాస కేంద్రం (భవిత సెంటర్)లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో శారదమ్మ మరియుఎంఈఓ కసనా నాయక్ చిన్నారులను ప్రోత్సహించారు.ప్రతి చిన్నారికి సమాన అవకాశాలు కల్పించి, వారిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని ఆమె పేర్కొన్నారు.ప్రేమ, ఆప్యాయత,ప్రోత్సాహం అందిస్తే ప్రత్యేక అవస రాలు కలిగిన పిల్లలు సైతం అన్ని రంగాల్లో రాణించగలరని అన్నారు.మహేశ్వరం భవిత కేంద్రంలో మేధో వైకల్యం కలిగిన 10 మందితో పాటు వినికిడి, దృష్టి లోపాలు కలిగిన మొత్తం 22 మంది చిన్నారులకు పునరావాస సేవలు అందిస్తున్నారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.విజేతలకు ఎంపీడీవో శారదమ్మ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ కసనా నాయక్, ఏపీఎం సంతోష్ కుమార్, సీసీలు, చిన్నారుల తల్లిదండ్రులు, ఇతరులు పాల్గొన్నారు.

ఘనంగా పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు

-నెహ్రూ ఆశయాలను కొనసాగిం చాలి. నాయకులు.

తెహెల్కా న్యూస్ భువనగిరి 14-11-2026.



భారతదేశ తొలి ప్రధానమంత్రి, భారతరత్న పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భం గా భువనగిరిలో నిర్వహించిన కార్యక్రమంలో నెహ్రూ చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్,గ్రంథాలయ సంస్థ చైర్మ న్ ఓవైస్ ఉర్ రెహమాన్ చిష్టి, పీసీసీ కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,31వ వార్డు కౌన్సిలర్ సుమయ్యా తబస్సుమ్ షఫీక్ అహ్మద్ తదితరులు పాల్గొని నెహ్రూ సేవలను స్మరించుకున్నా రు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ కీలక పాత్ర పోషించారని,స్వాతంత్ర్యం అనం తరం ఆధునిక భారతదేశ నిర్మా ణానికి బలమైన పునాదులు వే శారనిపేర్కొన్నారు.విద్య,విజ్ఞానం పారిశ్ర ామిక అభివృద్ధి,శాస్త్ర సాం కేతిక రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమ ని అన్నారు.ప్రత్యేకంగా పిల్లలంటే ఎంతో ప్రేమ కలిగిన నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకో వడం ఆయనకు మన దేశం అం దించే గొప్ప గౌరవమని తెలిపారు నేటి యువత నెహ్రూ ఆశయాల ను ఆదర్శంగా తీసుకొని దేశాభి వృద్ధిలో భాగస్వా ములు కావా లని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిట్టల బాల రాజ్,పదిగల ప్రదీప్,భట్టు రామ చంద్రయ్య, బానోత్ జ్యోతి, బాలే శ్వర్,శివతది తరులుపాల్గొన్నారు

గూడూరు ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గ్రామ సభలో సర్పంచ్ బింగిలి వేలు మంగ శ్రీనివాస్

తెహెల్కా న్యూస్ భువనగిరి 14-11-2026.

బాలల దినోత్సవం సందర్భంగా గూడూరు ఉన్నత పాఠశాలలో బాలలదినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ బింగిఅలివేలు మంగ శ్రీనివాస్.వారు మాట్లాడుతూ. బాలల దినోత్సవం సందర్భంగా బాలలకు అనుకూలమైన గ్రామ పంచాయతీ బాలల సమస్యలు, ప్రాధాన్యతలు,కార్యచరణ ప్రణా ళికపై పాఠశాలలో ప్రత్యేక గ్రామ సభలో చిన్నారిబాలికల నృత్యా నికి ముద్దురాలై బాలికలనృత్యం మిగతావారికి స్ఫూర్తిదాయకం కావాలని. బాలికలు సొంతంగా ఎదగాలని నగదు పారితోషకం అందించారు. బాల బాలికలు క్రమశిక్షణతో విద్యను అభ్యసిం చి కఠిన మైన ప్రాక్టీస్ చేసి సరి యైన సమయంలో విద్యను పొందినప్పుడే మీరు అనుకున్న లక్ష్యాలను చేరుకో గలరు. విద్యను అభ్య సించాల్సిన సమ యంలో సమయాన్ని వృధా చేసి తర్వాత సాధించా లను కుంటేమీ దగ్గరచదువు క్రమశిక్షణఉండదు. ఉపాధ్యా యులు చెప్పింది నేర్చు కొని తల్లిదండ్రుల పరిస్థితులు గుర్తుంచుకొని ఎదగాలన్నారు. బాలికలు ఎవరి మీద ఆధారప డకుండా స్వతాగా జీవించాలం టే సరైన సమయంలో విద్య ను అందుకొని మంచి క్రమ శిక్షణతో మెలిగి మీ లక్ష్యాన్ని చేరుకొని ధైర్యంగా స మాజంలో ముందు కు పోవచ్చు అని తెలిపారు. బాలబాలికల సమస్యలను తీర్చ డానికి గ్రామపం చాయతీ ఎప్పు డు ముందు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జూనా సత్యనా రాయణ,సింగిల్ విండో డైరెక్టర్ వనం శ్రీశైలం గౌడ్,



ప్రధా నోపాధ్యాయులు బాలనా గిరెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు,మహిళా సంఘం ప్రతి నిధులు,బాల బాలికలు పాల్గొ న్నారు.

వాకర్స్ కు అనుగుణంగా ప్రభాత్ నగర్ పార్కుకు, గేటు ఏర్పాటు

-అధికారులు హామీ ఇవ్వడంతో

-ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన కాలనీవాసులు.

ఎల్.బి.నగర్,నవంబర్ 14, తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



చైతన్యపురి డివిజన్ పరిధిలోని ప్రభాత్ నగర్ పార్కును గత వారం రోజుల క్రితం ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సందర్శించిన విషయం తెలిసిందే. దానిలో భాగంగా వాకర్స్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ప్రభాత్ నగర్ పార్కులో ప్రతిరోజూ వాకింగ్ చేస్తున్నామని,వందలాది మంది స్థానికులు ఈ పార్కుపైనే ఆధారపడి ఉన్నారని తెలిపారు.అయితే పక్కనే నిర్మాణంలో ఉన్న టీమ్స్ హాస్పిటల్ యాజమాన్యం పార్కు వద్ద గేటు ఏర్పాటు చేయనున్నట్లు తెలియడంతో ఆందోళన వ్యక్తం చేశారు.గేటు ఏర్పాటు చేస్తే పార్కులో వాకింగ్ చేయడానికి సరిపడా స్థలం లేకుండా పోతుందని, ఇప్పటికే వినియోగంలో ఉన్న పార్కును రెండు భాగాలుగా విభజించడం సమంజసం కాదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి స్పందిస్తూ గతంలో ఇట్టి టీమ్స్ హాస్పిటల్ శంకుస్థాపన కార్యక్రమంలో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ ని కలిసి ఇటు టీమ్స్ హాస్పిటల్ నందు పోలీస్ స్టేషన్,చిల్డ్రన్స్ పార్క్,వాటర్ ట్యాంక్,సబ్ స్టేషన్, తదితర కోసం స్థలం కేటాయించాలని కోరగా వారు వెంటనే స్పందించి దానికి సంబంధించిన జీ.వో. ఇవ్వడం జరిగింది.దానిలో భాగంగా సుధీర్ రెడ్డి వారం రోజుల క్రితం కాలనీవాసులను జోనల్ కమిషనర్ దగ్గరికి తీసుకెళ్లి గేటు విషయం చర్చించడం జరిగింది.అట్టి పార్కులో ఎట్టి పరిస్థితుల్లో గేటు పెట్టకుండా చూడాలని కోరడం జరిగింది వారు సానుకూలంగా స్పందించారు.ఈ రోజు పలువురు ఇంజనీర్ అధికారులు అట్టి పార్కు స్థలం దగ్గరికి రావడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి ఇట్టి పార్కులో నుండి గేటు పెట్టకుండా అట్టి పార్కు పక్కనే ఉన్న దేవాలయం ప్రక్కన గేటు నిర్మిస్తే ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు.అలాగే దేవాలయం పక్కన గేటు నిర్మిస్తే పక్కన ఉన్న వాచ్మెన్ రూమ్ కొంతమేర తొలగించాల్సి వస్తున్న నేపథ్యంలో వాచ్ మెన్ కు నూతన రూమ్ నిర్మించి అలాగే పార్కు నందు వాకింగ్ ట్రాక్ కూడా పునరుద్ధరణ చేయాలని కోరారు.దానికి అధికారులు దేవాలయం ప్రక్కన ఉన్న అట్టి స్థలాన్ని పరిశీలించి గేటు దేవాలయం పక్కనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.దానికి కాలనీ వాసులు సుధీర్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సరూర్ నగర్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, ఇంజనీరింగ్ అధికారులు విశ్వకుమార్, అనిత, భారతి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్ రెడ్డి,తోట మహేష్ యాదవ్,చంద్రశేఖర్ రెడ్డి,త్రివేది, జయశ్రీ, విశ్వ ప్రేమ్,గట్టు శీను, రమణారెడ్డి, కాలనీ అధ్యక్షులు బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి మరో ముందడుగు -- హయత్నగర్ ఓల్డ్ గ్రామానికి మహర్దశ!

- తెలంగాణ రాష్ట్ర యాదవ కార్పొరేషన్

-వైస్ చైర్మన్ గజ్జి భాస్కర్ యాదవ్.

ఎల్.బి.నగర్,నవంబర్ 14, తెహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



హయత్నగర్ ఓల్డ్ గ్రామ ప్రజల చిరకాల స్వప్నమైన బొడ్రాయి నుంచి జిల్లా పరిషత్ హై స్కూల్ పెద్ద పాఠశాల వరకు ప్రధాన రహదారి నిర్మాణానికి రూ.1 కోటి వ్యయంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్, ఏఐపిసిసి చైర్మన్ మధు యాష్కీ గౌడ్ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ వైస్ చైర్మన్ గజ్జి భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ అభివృద్ధి కార్యక్రమం చేపట్టడం జరుగుతోంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అభివృద్ధి అంటే కాంగ్రెస్ ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యంప్రజాపాలనతోనే ప్రగతి సాధ్యం!రానున్న రోజుల్లో హయత్నగర్ డివిజన్తో పాటు హైకోర్టు కాలనీ, లెక్చరర్స్ కాలనీ మరియు పరిసర డివిజన్లలో ప్రజలకు అవసరమైన ప్రతి అభివృద్ధి పనిని దశలవారీగా నెరవేర్చేందుకు కృషి చేస్తాం. కాలనీల్లో ఏవైనా సమస్యలు, అభివృద్ధి పనులకు సంబంధించిన అవసరాలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక హయత్ నగర్ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సామాజికన్యాయ ఉద్యమంలో న్యాయవాదుల పాత్ర కీలకం

-తెలంగాణ సీనియర్ సిటిజన్స్ కమీషన్ ముఖ్య కమీషనర్ జస్టిస్ ఈద తిరుమలదేవి

తెహెల్కా న్యూస్ నవంబర్ 14,

80 ఏండ్ల స్వాతంత్ర దేశంలో నేటికి ఆయా సమూహాల మధ్య అసమానతలు కొనసాగుతున్నాయని, ప్రత్యేకించి కన్న తల్లితండ్రులను నిర్లక్ష్యం చేయడం, వారి ఆస్తిని లాక్కొని ఇంటి నుండి గెంటి వేస్తూ అసమానతలు పెంచుతున్నారని సమాజంలోని సకల అసమానతలను తొలగించడంలో న్యాయవాదులు కీలకపాత్ర పోషించాలని తెలంగాణ సీనియర్ సిటిజన్స్ కమీషన్ ముఖ్య కమీషనర్ జస్టిస్ ఈద తిరుమల దేవి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కేంద్రం హంటర్ రోడ్ లోని 'డి' కన్వెన్షన్ లో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ 6వ రాష్ట్ర సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కులో గౌరవంగా జీవించే హక్కు కూడా ఉందని, అన్ని ఉండి ఇంటి నుండి గెంటి వేయబడుతున్న వృద్ధుల గూర్చి మాట్లాడి వారికి అండగా నిలవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు అకాడమి చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ సామాజిక అసమానతలను రూపుమాపి సమానత్వ సమాజ నిర్మాణంలో న్యాయవాదులు కీలకపాత్ర పోషించాలని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో న్యాయవాదుల కీలకపాత్ర పోషించారని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కూడా న్యాయవాదులు త్యాగపూరిత పోరాటం చేశారని నేడు దేశ వ్యాప్తంగా జరుగుతున్న సామాజిక న్యాయ ఉద్యమంలో న్యాయవాదులు కీలకపాత్ర పోషించడం ఆనందపడాల్సిన విషయమని అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా మెజార్టీ ప్రజలైన బహుజన వర్గాల హక్కులను సాధించి వారి వాటా సాధించడంలో న్యాయవాదులు అవసరముందని అన్నారు. అంబేద్కర్ న్యాయవాది కాబట్టే అణగారిన ప్రజలకు ఎన్నో హక్కులను రాజ్యాంగంలో పొందుపర్చారని ఆ హక్కులను సాధించడం కోసం న్యాయ బద్ధంగా పోరాటం చేయడంతో పాటు అణగారిన



వర్గాల ఐక్యతతో రాజకీయ అధికారం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు ఎన్ జె శాంసన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ పిలుపునిచ్చిన 'పే బ్యాక్ టు సొసైటీ' లక్ష్యంగా నల్ల కోట్లతో నీలి విప్లవం నినాదంతో ఐ ఎల్ పి ఎ పనిచేస్తుందని మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ సిద్ధాంత పునాదితో నిరంతరం బహుజన అణగారిన పేద న్యాయవాదుల వృత్తి నైపుణ్యం కోసం కృషి చేస్తూనే బహుజన సమాజ చైతన్యం కోసం పని చేస్తున్నామని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని గ్రామ గ్రామానికి తీసుకెళ్లడమే ఐ ఎల్ పి ఎ లక్ష్యమని ఆయన అన్నారు. బి.సి మోర్చా జాతీయ అధ్యక్షులు చౌదరి వికాస్ పటేల్ అధ్యక్షతన జరిగిన సదస్సులో గౌరవ అతిథులుగా హనుమకొండ జిల్లా జడ్జిలు ఎం.ఆర్. సునీత వరంగల్ మొదటి అదనపు జిల్లా జడ్జి మైత్రేయి మాట్లాడుతూ ఎన్నో కష్టాలకోర్చి లా చదివిన వారికి జీవితంలో సెటిల్ కావడం కష్టంగా ఉందని అన్నారు. ప్రారంభ సెషన్ అనంతరం నాలుగు సెషన్లల్లో సదస్సు వైభవంగా జరిగింది. 79 ఏండ్ల స్వాతంత్ర భారతంలో మహిళా స్వేచ్ఛ అనే అంశంపై ప్రొఫెసర్ ఇ. సుధారాణి, ఎస్ ఐ ఆర్ పేరుతో ఓట్ల తొలగింపు అనే అంశంపై ప్రొఫెసర్ గుగులోతు వీరన్న నాయక్, సామాజిక న్యాయం – బహుజనుల ఐక్యత అనే అంశంపై తెలుగు అకాడమీ రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ప్రజాస్వామ్యంలో జడ్జీల నియామకం – లోపాలు అనే అంశంపై ఐ ఎల్ పి ఎ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పొన్నం దేవరాజు గౌడ్



ఉపన్యాసాలు ఇచ్చారు. వీరితో పాటు మెటుపల్లి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దయ రాజారాం, బహుజన ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షులు దాసురాం నాయక్, ప్రొఫెసర్ డాక్టర్ కూరపాటి రమేష్, బ్యాంసెఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి నరేందర్, బ్యాంసెఫ్ నాయకులు ఎ సంతోష్ కుమార్, ఐ ఎల్ పి ఎ నాయకులు తిప్పన డాంగే, తీగల జీవన్ గౌడ్, వి.ఎం. కృష్ణారెడ్డి, అనంత ఆంజనేయులు, భానుప్రియ, చిల్ల రమేష్, టి. డేవిడ్, మహమ్మద్ ముధసిర్ అహ్మద్, వెంకటయ్య ముదిరాజ్ తదితర మేధావులు హాజరై సందేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, సదస్సు కన్వీనర్ ప్రారంభోపన్యాసం ఇవ్వగా రాష్ట్ర ఉపాధ్యక్షులు తీగల జీవన్ గౌడ్ వందన సమర్పణ చేశాడు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి ఐ ఎల్ పి ఎ నాయకులు జన్ను పద్మ, సామ హేమలత, లక్కినేని సత్యనారాయణ, మామిడాల సత్యనారాయణ, వల్లపు మధుసూదన్, బండి మొగిలి, భుజంగరావు, సిద్ధిరాములు, పులిగిల్ల భిక్షపతి, విలాసాగరం సురేందర్ గౌడ్, చింత సాంబశివరావు, పూసపల్లి శ్రీనివాస్, అవులూరి సత్యనారాయణ, రంగోజు భిక్షపతి, తల్లమల్ల హస్సేన్, గోపికృష్ణ, పూస మల్లేష్, ఎగ్గడి సుందర్ రామ్, మనీశ్వరి, బద్రు నాయక్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పర్యటనకు వ్యతిరేకంగా నిరసన

తెహెల్కా న్యూస్ భువనగిరి 14-11-2026.

హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌కు విచ్చేసిన రాహుల్ గాంధీ పర్యటనకువ్యతి రేకంగా, తెలంగాణ యువతకు ఇచ్చిన హామీలను అమలు చే యాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు భువనగిరి పట్టణంలోని వినాయక చౌరస్తా వద్ద బీజేవైఎం భువనగిరి పట్టణ అధ్యక్షుడు మామిడోజు పవన్ కుమార్ ఆధ్వర్యంలో,ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యువమోర్చా నాయకులు మయా దశరథ పాల్గొని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసి, గో బ్యాక్ రాహుల్ గాంధీ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి మయా దశరథ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సమ యంలో నిరుద్యోగ యువత కు 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తా మని హామీ ఇచ్చిందని,కానీ ఆ హామీ అమలులో తీవ్ర జాప్యం జరుగుతోందని అన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తు న్న నిరుద్యోగ యువ తకు ప్రభు త్వం స్పష్టమైన సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలోని వేలాది మంది విద్యార్థులకు సంబంధిం చిన ఫీజు రీయిం బర్స్‌మెంట్ బ కాయిలు పెండింగ్‌లో ఉండటం తో విద్యార్థులు,వారి తల్లిదండ్రు లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని పేర్కొన్నారు. స్కాలర్‌షిప్‌లు ,హాస్టల్ మెస్ ఛార్జీలు సకాలంలో విడుదల చే యక పోవడం వల్ల పేద విద్యార్థు ల విద్యాభ్యాసానికి ఆటంకం కలుగుతోందని అన్నారు. హైదరాబాద్‌కు భారత్ సమ్మిట్ కు విచ్చేసిన రాహుల్ గాంధీ తెలంగాణ యువత, విద్యార్థుల సమస్యలపై స్పందించి సమాధా నం చెప్పాలని, కాంగ్రెస్ ప్రభుత్వం యువ తకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ భువ నగిరి పట్టణ అధ్యక్షుడు రత్నా పురం బలరాం,



19వ వార్డు కౌన్సి లర్ జెర్రిపోతుల స్వర్ణలత.జిల్లా మీడియా కన్వీనర్ ఆకుతోట రా మకృష్ణ,మంగు నర్సింహా రావు, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్య దర్శి కుంకుంట్ల రమేష్,ఎరువు ల శివ.ఎస్సీ మోర్చా పట్టణ అ ధ్యక్షుడు గాయపాక పృథ్వీ, కిసా న్ మోర్చా పట్టణ అధ్యక్షుడు బాలశంకర్,ఓబీసీ మోర్చా నా యకుడు నాగరాజు,ఎదుగాని సంతోష్. జెర్రి పోతుల భరత్, రత్నాపురం ప్రవీణ్. దీజీవీ పట్టణ ప్రధాన కార్యదర్శి బొల్లారం మధు,పాక మహేష్,వాస సాయి చరణ్, మనీష్, గౌర్ల ఆనంద్,మర్రి శివ,బొమ్మ భాను, ఉదయగిరి సందీప్, పవన్, మేడబోయిన సాయి తదితరులు పాల్గొన్నారు.

మైదానంలో ఘోరం.. ప్రత్యర్థి ఆటగాడి ప్రాణం తీసిన ఘటనలో గోల్‌కీపర్‌పై 12 మ్యాచ్‌ల నిషేధం

ఫుట్‌బాల్ మైదానంలో జరిగిన ప్రమాదకర ఘటన ఓ ఆటగాడి ప్రాణం తీసింది. ఈ ఘటనకు కారణమైన గోల్‌కీపర్‌పై స్పెయిన్ ఫుట్‌బాల్ సమాఖ్య కఠిన చర్యలు తీసుకుంది. ఎఫ్‌సీ అండోరా గోల్‌కీపర్ జీసస్ ఓవోనోపై 12 మ్యాచ్‌ల నిషేధం విధించింది. గోల్ కీపర్ జీసస్ ఓవోనోను ఢీకొన్న ఘటనలో టెనెరిఫే జట్టు ఫార్వర్డ్ జీసస్ డి మిగ్వెల్ తీవ్రంగా గాయపడి మరణించాడు. నవంబర్ 2న స్పెయిన్ రెండో డివిజన్ లీగ్‌లో అండోరా, టెనెరిఫే జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఆట చివరి దశలో డి మిగ్వెల్‌ను ఓవోనో బలంగా ఢీకొట్టడంతో రిఫరీ అతడికి రెడ్‌కార్డు చూపించాడు. మరుసటి రోజు 30 ఏళ్ల డి మిగ్వెల్ మరణించాడు. రిఫరీ నివేదికను పరిశీలించిన క్రమశిక్షణ కమిటీ.. ప్రత్యర్థి ఛాతీపై కాలితో అతిగా బల ప్రయోగం చేస్తూ కొట్టినందుకే ఓవోనోకు రెడ్‌కార్డు ఇచ్చినట్లు పేర్కొంది. ఘటన తీవ్రత, దాని విషాదకర పరిణామాలను దృష్టిలో ఉంచుకుని గరిష్ఠంగా 12 మ్యాచ్‌ల నిషేధం విధిస్తున్నట్లు తెలిపింది. ఈ ఘటనతో నిలిచిపోయిన మ్యాచ్‌ను తిరిగి నిర్వహించకూడదని కూడా సమాఖ్య నిర్ణయించింది. మ్యాచ్ ఆగిపోయే సమయానికి ఇరు



జట్లు 2-2తో సమంగా ఉన్నాయి. మిగిలిన ఆటను కొనసాగించకుండా అదే స్కోరును ఖరారు చేయడం విషాద ఘటన నేపథ్యంలో గౌరవప్రదమైన నిర్ణయమని సమాఖ్య పేర్కొంది. ఘటన తర్వాతి రోజులు తన జీవితంలో అత్యంత కఠినమైనవని, డి మిగ్వెల్ మరణం తనకు తీవ్ర వేదన కలిగించిందని ఓవోనో స్పందించాడు. ప్రస్తుతం అతడు కుటుంబ సభ్యులతో ఉంటున్నట్లు అండోరా కోచ్ కార్లెస్ మాన్సో తెలిపారు. మళ్లీ ఆటలోకి రావాలా? ఎప్పుడు రావాలి? అన్నది ఓవోనోనే నిర్ణయించుకుంటాడని, క్లబ్ నుంచి ఎలాంటి ఒత్తిడి ఉండదని స్పష్టం చేశారు. అతడికి అన్ని విధాలా అండగా ఉంటామని చెప్పారు.

గుజరాత్ టైటాన్స్‌కు హర్షల్ పటేల్.. భారీ ట్రేడ్‌కు సన్‌రైజర్స్ గ్రీన్ సిగ్నల్!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) రిటెన్షన్ గడువుకు ముందు ఒక కీలకమైన మార్పు చోటుచేసుకుంది. సీనియర్ ఫాస్ట్ బౌలర్ హర్షల్ పటేల్ సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) నుంచి గుజరాత్ టైటాన్స్ (జీటీ)కు బదిలీ అవుతున్నాడు పూర్తి నగదు రూపంలో (ఆల్-క్యాష్ ట్రేడ్) కుదిరిన ఈ ఒప్పందం ద్వారా అతడు గుజరాత్ టైటాన్స్ లోకి అడుగుపెడుతున్నాడు.ఈ ఒప్పందంలో భాగంగా గుజరాత్ టైటాన్స్ రూ.4 కోట్లు చెల్లించనుంది. 2025 మెగా వేలంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ.8 కోట్లు వెచ్చించి హర్షల్‌ను సొంతం చేసుకోగా, ఇప్పుడు అందులో సరిగ్గా సగం ధరకే గుజరాత్ టైటాన్స్ అతడిని ట్రేడ్ చేసుకున్నట్టు తెలుస్తోంది. 35 ఏళ్ల ఈ వెటరన్ పేసర్‌కు ఐపీఎల్‌లో ఇది ఐదో జట్టు కావడం విశేషం. గతంలో అతడు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. అహ్మదాబాద్‌లో జన్మించిన హర్షల్ పటేల్‌కు గుజరాత్‌తో బలమైన అనుబంధం ఉంది. దేశవాళీ క్రికెట్‌లోనూ అతడు గుజరాత్ జట్టు తరఫునే ఆడుతుండటంతో ఈ ట్రేడ్ అతడికి నిజమైన సొంతగూటి చేరికగా మారింది. వాస్తవానికి 2024, 2025 వేలంపాటల్లో హర్షల్ పటేల్‌ను దక్కించుకోవడానికి గుజరాత్ టైటాన్స్ తీవ్రంగా ప్రయత్నించింది. ఎట్టకేలకు ఈ ట్రేడ్ ద్వారా అతడిని తమ జట్టులోకి చేర్చుకోవడంలో సఫలమైంది. 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ తరఫున ఆడిన హర్షల్ 16 వికెట్లు తీసి మంచి ప్రదర్శన కనబరిచాడు. అయితే 2026 సీజన్‌లో అతడికి అవకాశాలు గణనీయంగా తగ్గాయి. ఆ సీజన్‌లో కేవలం 5 మ్యాచ్‌ల్లో మాత్రమే ఆడిన అతడు ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. ఆ



సమయంలో హైదరాబాద్ జట్టు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ లాంటి అన్‌క్యాప్డ్ భారత పేసర్లకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చింది. ప్రస్తుతం గుజరాత్ టైటాన్స్‌లో కగిసో రబడా, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, జేసన్ హోల్డర్ వంటి బలమైన పేస్ విభాగం ఉంది. ఇప్పుడు వారితో హర్షల్ పటేల్ జతకట్టనున్నాడు. డెత్ ఓవర్లలో హర్షల్ నైపుణ్యం, అపార అనుభవం గుజరాత్ టైటాన్స్ బౌలింగ్ లైనప్‌కు మరింత బలాన్ని చేకూర్చనున్నాయి.

స్పోర్ట్స్

బౌలర్‌కు తెలియకుండా ఎలా ఉంటుంది?.. కమిన్స్ మాటలపై వసీం అక్రమ్ సందేహం!



ఆస్ట్రేలియా క్రికెట్‌ను గతంలో కుదిపేసిన 'శాండ్‌పేపర్' వివాదం మరోసారి రాజుకుంది. ఈసారి ఈ వివాదంపై పాకిస్థాన్ దిగ్గజ ఫాస్ట్ బౌలర్ వసీం అక్రమ్ స్పందిస్తూ, బౌలర్లకు తెలియకుండా బంతిని ట్యాంపర్ చేయడం ఎలా సాధ్యమని ప్రశ్నించాడు. సహచర ఆటగాడు ఉస్మాన్ ఖవాజా చేసిన ఆరోపణలను ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఖండించిన నేపథ్యంలో, ఒక బౌలర్‌గా తన అభిప్రాయాన్ని అక్రమ్ పంచుకున్నాడు.2018లో కేప్ టౌన్ టెస్టులో బాల్ ట్యాంపరింగ్ జరిగిన విషయం జట్టులోని ఆటగాళ్లందరికీ తెలుసని ఉస్మాన్ ఖవాజా ఇటీవల విడుదలైన తన ఆత్మకథలో పేర్కొన్నాడు. ఈ వ్యాఖ్యలను అప్పటి జట్టులో భాగమైన ప్రస్తుత కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తీవ్రంగా ఖండించాడు. అయితే, ఒక బౌలర్‌గా బంతి స్థితిలో ఏ చిన్న మార్పు వచ్చినా వెంటనే తెలిసిపోతుందని వసీం అక్రమ్ అభిప్రాయపడ్డాడు. ఈ విషయంపై సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఒక వీడియోలో అక్రమ్ మాట్లాడుతూ.. "ఒక బౌలర్‌గా 5వ ఓవర్ అయినా, 50వ ఓవర్ అయినా బంతి చేతికి రాగానే దాని పరిస్థితిని పరిశీలిస్తాం. రివర్స్ స్వింగ్ రాబట్టడానికి బంతిని ఒకవైపు నునుపుగా, మరోవైపు గరుకుగా ఉంచుతాం. ఒక్కోసారి బంతిని నేలకేసి కొట్టినప్పుడు చిన్న గీత పడవచ్చు. కానీ, శాండ్‌పేపర్‌తో రుద్దినప్పుడు ఏర్పడే గీతలు పూర్తిగా భిన్నంగా ఉంటాయి. ఆ మార్పును బౌలర్‌గా నేను వెంటనే పసిగడతాను" అని వివరించాడు.

న్యూ ఇయర్ కానుకగా వస్తున్న 'VISA వింటారా సరదాగా'



యంగ్ హీరో అశోక్ గల్లా, శ్రీ గౌరీ ప్రియ జంటగా నటిస్తున్న తాజా చిత్రం విడుదల తేదీ ఖరారైంది. నూతన సంవత్సర కానుకగా 2027 జనవరి 1న ఈ యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌ను ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ప్రేమ, స్నేహం,వినోదం మేళవింపు గా రూపొందుతున్న ఈ చిత్రం యువతను విశేషం గా ఆకట్టు కుం టుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఉద్భవ్ రఘు దర్శకత్వంలో తెరకెక్కు తున్న ఈ సినిమా పూర్తిగా అమెరికా నేపథ్యంలో సాగుతుంది. ఉన్నత ఆశయాలతో విదేశాలకు వెళ్లిన తెలుగు విద్యార్థుల జీవితాలు, వారి జీవన శైలి, ఎదురయ్యే సవాళ్లు, స్నేహాలు, ప్రేమ ప్రయా ణాల చుట్టూ ఈ కథనం నడుస్తుంది. విద్యార్థి దశలోని సరదా క్షణాలతో పాటు అనుకోని పరిస్థి తులను హాస్యభరితంగా, ఆసక్తికరంగా దర్శకుడు తెరపై ఆవిష్కరించినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో రాహుల్ విజయ్, శివా త్మిక రాజశేఖర్, సత్య, వైవా హర్ష, గుండు సుద ర్శన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగ వంశీ ఎస్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకంపై సాయి సౌజన్య సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రానికి విజయ్ బుల్గా నిన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'అనగా అనగా అమెరికా', 'చింగారి' పాటలు శ్రోత ల నుంచి మంచి ఆదరణ పొం దాయి. సంజిత్ హెగ్డే పాడిన పాట అమెరికా ప్రయా ణంలోని ఉత్సాహాన్ని ప్రతిబింబించగా, సిద్ శ్రీరామ్, లిప్సిక ఆలపించిన పాట ప్రేమలోని అనుభూతులను చక్కగా పలికించింది. ఇప్పటికే విడుదలైన రెండు టీజర్లు, హీరోహీరోయిన్ల మధ్య కెమిస్ట్రీ సినిమాపై సానుకూల బజ్‌ను ఏర్పరిచాయి. 2027 నూతన సంవత్సరాన్ని పూర్తి స్థాయి వినో దంతో ప్రారంభించేందుకు ఈ చిత్రం సిద్ధ మవుతోంది.

డబుల్ సక్సెస్‌తో దిల్ రాజు.. పవన్‌తో మరో సినిమాపై కీలక ప్రకటన

ప్రముఖ నిర్మాత దిల్ రాజు ప్రస్తుతం రెట్టింపు ఉత్సాహంతో ఉన్నట్లు తెలిపారు. తాను పంపిణీ చేసిన రెండు సినిమాలు ఘనవిజయం సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తన నిర్మాణ సంస్థ నుంచి రాబోయే చిత్రాల వివరాలను వెల్లడించాడు.ఎతెలుగు రాష్ట్రాల్లో తాము పంపిణీ చేసిన రణబీర్ కపూర్ 'రామాయణం' చిత్రం ఇప్పటికే రూ. 1000 కోట్ల వసూళ్ల మార్కును అధిగమించిందని, లాంగ్ రన్‌లో రూ. 2000 కోట్ల నెట్ సాధించే అవకాశం ఉందని దిల్ రాజు అంచనా వేశారు. అలాగే నైజాం ఏరియాలో విడుదల చేసిన సూర్య నటించిన 'సీన్' చిత్రం కూడా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుందని, తక్కువ బడ్జెట్‌లోనూ బలమైన కథాంశంతో విజయం సాధించవచ్చని ఈ సినిమా నిరూపించిందని పేర్కొన్నాడు. ఈ రెండు విజయాలు తనకు మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయని ఆయన తెలిపాడు. ఈ సందర్భంగా తన కొత్త ప్రాజెక్టుల వివరాలను ఆయన వెల్లడించాడు. రవితేజతో రూపొందించనున్న చిత్రానికి 'వీరాధి వీరులంట' అనే టైటిల్ ఖరారు చేశామని, ఫిబ్రవరి నుంచి చిత్రీకరణ ప్రారంభం కానుందని పేర్కొన్నాడు. సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ హీరోగా పరిచయమవుతున్న 'ఎల్లమ్మ'తో పాటు విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న 'రౌడీ జనార్దన' చిత్రాలను వచ్చే వేసవిలో విడుదల చేసేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలిపాడు.



హైదరాబాద్‌లో ఏఆర్ రెహమాన్ లైవ్ కాన్సర్ట్.. తేదీ, టికెట్ల వివరాలివే!

సంగీత ప్రియులకు మరో అద్భుతమైన అవకాశం రానుంది. ఆస్కార్, గ్రామీ అవార్డుల విజేత, ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ హైదరాబాద్‌లో సంగీత కచ్చేరీ ఇవ్వనున్నారు. తన 'వండర్‌మెంట్ టూర్'లో భాగంగా 2027 జనవరి 31న గచ్చిబౌలి స్టేడియంలో ఈ కార్యక్రమం జరగనుంది. నోయిజ్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్వహిస్తున్న ఈ షోలో లైవ్ ఆర్కెస్ట్రాతో పాటు ప్రత్యేక ప్రదర్శన ప్రేక్షకులను అలరించనుంది. సాయంత్రం 7 గంటలకు ప్రారంభమయ్యే ఈ ప్రదర్శన దాదాపు మూడు గంటల పాటు కొనసాగనుంది. హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రెహమాన్ స్వరపరిచిన పాటలను వినిపించనున్నారు. ఐదేళ్లకు పైబడిన వారికి ఈ కార్యక్రమంలోకి ప్రవేశం కల్పించనున్నారు. హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చే అవకాశం ఉంది. 'రోజా', 'దిల్ సే', 'రంగ్ దే బసంతి', 'జోధా అక్బర్', 'పొన్నియిన్ సెల్వన్' వంటి చిత్రాలకు రెహమాన్ అందించిన సంగీతం విశేష ఆదరణ పొందింది. 'స్లమ్‌డాగ్ మిలియనీర్' చిత్రానికి రెండు ఆస్కార్ అవార్డులు అందుకున్న ఆయన.. పలు గ్రామీ పురస్కా రాలనూ గెలుచుకున్నారు. భాషలకతీతంగా అభిమానులను సంపాదిం చుకున్న ఆయన పాటలను ప్రత్యక్షంగా వినే అవకాశం కోసం సంగీత ప్రియులు ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమానికి టికెట్ ధరలు రూ. 2,249 నుంచి ప్రారంభమవుతాయి. బుక్‌మైషో ద్వారా టికెట్లు అందుబాటులో ఉన్నాయి.



మేనల్లుడు సిద్ధార్థ్ గల్లా పెళ్లి. వారణాసి షూటింగ్‌కు మహేశ్ బాబు విరామం?



సూపర్ స్టార్ మహేశ్ బాబు తన తాజా భారీ చిత్రం 'వారణాసి' షూటింగ్ నుంచి కొద్దిరోజుల పాటు చిన్న విరామం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. తన మేనల్లుడు సిద్ధార్థ్ గల్లా వివాహ వేడుకకు హాజర య్యేందుకు ఆయన చిత్రీకరణకు తాత్కాలికంగా బ్రేక్ ఇవ్వనున్నట్లు సమాచారం. ఈ మేరకు సోషల్ మీడియాలో వార్తలు విస్తృతంగా చక్కర్లు కొడుతు న్నాయి. దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రూపుదిద్దుకుంటున్న 'వారణాసి' చిత్రంలో మహేశ్ బాబు ప్రస్తుతం నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. అయితే, కుటుంబంలో అత్యంత ముఖ్యమైన వేడుక జరగనుండటంతో మహేశ్ బాబు కొన్ని రోజుల పాటు షూటింగ్ పనులను పక్కనపెట్టి పెళ్లి వేడుకల్లో పాల్గొనేందుకు సిద్ధమ వుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే సిద్ధార్థ్ గల్లా పెళ్లికి సంబంధించిన ప్రీ-వెడ్డింగ్ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మహేశ్ బాబు అర్ధాంగి నమ్రతా శిరోద్కర్ ఈ వేడుకలకు సంబం ధించిన ఫొటోలను ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా పంచుకున్నారు. దీంతో మహేశ్ బాబు కూడా త్వరలోనే ఈ వేడుకలకు హాజర వుతారన్న ప్రచారానికి బలం చేకూరింది. ఇక 'వారణాసి' సినిమా విషయానికొస్తే, ఈ చిత్రంపై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో మహేశ్ బాబు ఎద్దుపై కూర్చుని, చేతిలో త్రిశూలం పట్టుకున్న పవర్‌ఫుల్ లుక్‌లో కనిపించి అభిమా నులను విపరీతంగా ఆకట్టుకున్నారు. ఈ సినిమాలో గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా, మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్‌ను 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది. వివాహ వేడుక పూర్తయిన వెంటనే మహేశ్ బాబు తిరిగి 'వారణాసి' సెట్స్‌లో జాయిన్ కానున్నట్లు తెలుస్తోంది.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com